దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 219 | ది. 6-11-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 219 | Date : 6-11-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## భువనమ్మకు గోల్డెన్ పీకాక్ (బంగారు నెమలి) అవార్డు

### -భావోద్వేగానికి గురైన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



**లండన్,నవంబర్ 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ వీసీఎండీ నారా భువనేశ్వరికి ప్రతిష్టాత్మక బంగారు నెమలి (గోల్డెన్ పీకాక్) అవార్డు లభించింది లండన్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో ప్రధానం చేసింది. హెరిటేజ్ సంస్థ తరఫున నారా భువనేశ్వరి ఈ గౌరవాన్ని స్వీకరించారు. లండన్ లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం రాత్రి 1:30 గంటల సమయంలో ఈ పురస్కార ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలోనే భువనేశ్వరికి వ్యక్తిగతంగా డిస్టింగ్విష్ ఫెలోషిప్ -2025 అవార్డు కూడా అందజేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ప్రజాసేవ, మహిళా సాధికారత, విద్య, వైద్యం, రక్తదానం, తల సేమియా సహాయం వంటి రంగాల్లో చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హెరిటేజ్ ఫుడ్స్ ను దేశంలోని ప్రముఖ డెయిరీ బ్రాండ్ గా తీర్చిదిద్దడం, పారదర్శక పాలన, సామాజిక బాధ్యత, రైతుల సాధికారత, కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు, కోట్లాదిమంది వినియోగదారులకు సేవలు అందించడం వంటి కారణాలతో ఈ అవార్డు లభించింది. భువనేశ్వరి నాయకత్వంలో సంస్థ ఈ ఘనత సాధించింది. ఇది హెరిటేజ్ ఫుడ్స్ కు మొదటి అవార్డు కాదు. 2017 లోనూ ఐఓడీ నుంచి కార్పొరేట్ గవర్నెన్స్ & సస్టైనబిలిటీ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. భువనేశ్వరి అప్పట్లోనూ సంస్థ తరఫున ఆ అవార్డును స్వీకరించారు. చంద్రబాబు నాయుడు ఎక్స్ లో పోస్ట్ చేస్తూ, "భువనేశ్వరి ఈ రెండు అవార్డులు అందుకోవడం గర్వకారణం. ఆమె సేవలు, నాయకత్వం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి." అని తెలిపారు. భువనేశ్వరి కూడా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మా చాలా త్రిల్లింగ్ గాను, గర్వంగాను ఉంది అంటూ తనయుడు, మంత్రి నారా లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు.

## బీఆర్ఎస్ ని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారు

- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 5 (వార్తాప్రభ) :** బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

## అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ.. నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయండి

### తుఫాన్ నష్టం, అవనిగడ్డ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ సమీక్ష



**విజయవాడ, నవంబర్ 5 (వార్తాప్రభ) :** తుఫాన్ నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, జిల్లా అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలను అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్ ల పునరుద్ధరణ చేయాలని చెప్పారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం కలిగించాలని డిప్యూటీ సీఎం అధికారులతో అన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండు రోజులపాటు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 8వ తేదీ తిరుపతి జిల్లా పరిధిలోని ఎర్రచందనం డిపోని సందర్శిస్తారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లో ఎర్రచందనం అక్రమ రవాణా, స్మగ్లింగ్ నిరోధంపై టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 9వ తేదీ పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపును సందర్శిస్తారు. కుంకీ ఏనుగుల సంరక్షణతో పాటు ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ నియంత్రణకు అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధానాలను పరిశీలిస్తారు.

## 27న సింగపూర్ కు ఉత్తమ ఉపాధ్యాయులు

- డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి
- డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే
- విద్యాశాఖపై రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



**అమరావతి,నవంబర్ 5 (వార్తాప్రభ) :** అధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈనెల 27వతేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈనెల 27నుంచి డిసెంబర్ 2వతేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్ లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనంచేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వతేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్ ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. డిఇఓ, ఎంఇఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ-ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్ -1 గైడ్ లైన్స్ కు అనుగుణంగా ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్కుకు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వతరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతి లో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: ముఖేష్ కుమార్ మీనా

- అమరావతిలో అబ్కారీ శాఖ పై రాష్ట్ర స్థాయి సమీక్ష
- అక్రమార్జనకు పాల్పడితే తీవ్ర పరిణామాలు



**అమరావతి,నవంబర్ 5 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సాధారణ పరిపాలన - రాజకీయం, అబ్కారీ, గనులు ) ముఖేష్ కుమార్ మీనా హెచ్చరించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. మంగళగిరి ఆబ్కారీ కమీషనర్ కార్యాలయంలో బుధవారం ఆయా జిల్లాల ఆబ్కారీ అధికారులు, అసిస్టెంట్, డిప్యూటీ కమిషనర్ల తో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ములకల చెరువు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. నేరం జరిగిన సందర్భంలో పాటించాల్సిన సాధారణ ప్రోటోకాల్ ను అనుసరించక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై రాష్ట్ర స్థాయిలో అబ్కారీ కమీషనర్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ లు 15 రోజులకు ఒకసారి, ముఖ్య కార్యదర్శిగా తాను నెలకు ఒకసారి అన్ని విషయాలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు.

## 'టెక్స్‌టైల్స్' లో 9 ఎంవోయూలు - రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి,నవంబర్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి తొమ్మిది కంపెనీలు ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వంతో ఈ కంపెనీల ప్రతినిధులతో ఎంవోయూలు కుదుర్చుకోనున్నట్లు తెలిపారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో తొమ్మిది కంపెనీల ప్రతినిధులతో మంత్రి సవిత సమావేశం నిర్వహించారు. వారిలో అయిదుగురు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మేటరెస్ మాన్యుఫ్యాక్చరింగ్, అపెరల్ ప్రొడక్షన్, గార్మెంట్స్ తయారీ, పోలిస్టర్ వేడింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఆ కంపెనీ ప్రతినిధులు ఆసక్తి చూపారన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్ లో పాల్గొని, టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోడానికి ఆయా కంపెనీ ప్రతినిధులు సంసిద్ధం వ్యక్తంచేశారన్నారు. తమ కంపెనీలను రాయలసీమలో ఏర్పాటు చేయడానికి వారు ముందుకొచ్చారన్నారు. ఏయే ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయబోయేది పార్టనర్ షిప్ సమ్మిట్ లో ఖరారు కానుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన టెక్స్ టైల్స్ పాలసీతో ఏపీలో పెట్టుబడులకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్నారు.

## చేవేళ్లలో మరో ప్రమాదం. మర్రి చెట్టును ఢీకొట్టిన కారు..



**చేవెళ్ల,నవంబర్ 5 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాలను వరుస రోడ్డు ప్రమాదాలు కుదిపేస్తున్నాయి. నిన్నటి ఘటన మరవకముందే ఈ రోజు అదే రూట్‌లో మరో యాక్సిడెంట్ జరిగింది. చేవెళ్ల - హైదరాబాద్ జాతీయ రహదారిపై.. హైదరాబాద్ నుంచి చేవెళ్ల వైపుగా వెళ్తుంది కారు. మ్నోయినాబాద్ మండల పరిధిలోని తాజ్ సర్కిల్ దగ్గర రోడ్డు ఇరుకుగా ఉండటంతో.. వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి పక్కనే ఉన్న మర్రి చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ఐదుగురు ఉండగా.. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల ఫిర్యాదుతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు రక్తపుమడుగులో ఉన్న బాధితులను సమీపంలోకి హాస్పిటల్ కి తరలించారు. ఆపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతును, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

### -రాష్ట్ర హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు/ఏలూరు, నవంబర్ 5 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతీ రైతుని, ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడు టిడిపి కార్యాలయంలో బుధవారం పాత్రికేయులతో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, కూటమి నాయకులు కార్యకర్తలు తుఫాన్ కు మూడు రోజుల ముందు నుండి ప్రజలను అప్రమత్తం చేసి, తుఫాన్ తరవాత సహాయక చర్యలు చేపట్టామన్నారు. తుఫానుకు ముందు, తరవాత కూడా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలు, ఆస్థి నష్టాలను వెంటనే గుర్తించి రైతులకు, బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1, 63, 366 హెక్టార్లలో పంటల నష్టం జరిగిందన్నారు. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో తుఫానులు, వరదలు కారణంగా నష్టపోయిన రైతులకు 310. 30 కోట్ల రూపాయలు పరిహారంగా అందించామన్నారు. రైతుల పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. తుఫాన్ ముందు 10 రోజులు, తరవాత వారంరోజుల వరకు ప్రజలకు కనీసం ప్రజలకు మొఖం కూడా చూపించకుండా బెంగుళూరులో సేదదీరుతున్న వైసిపి నాయకుడు తుఫాన్ పూర్తిగా వెలిసిన తరవాత కలుగులోంచి ఎలుకలాగా బయటకు వచ్చి భీభత్సం చేసి, రైతులు, ప్రజలపై కపట ప్రేమ చూపుతూ, మొంథా తుఫాన్ కారణంగా 15 లక్షల ఎకరాలలో తుఫాన్ నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారధి ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులూ 10 మంది, కూటమి పార్టీల నుండి తాను, మరో పది మంది నాయకులూ రాష్ట్రంలో పర్యటించి పంట నష్టాలను పరిశీలిస్తామని, తమ ప్రభుత్వం చెప్పిన లెక్కలు తప్పు రుజువైతే తాము దేనికైనా సిద్ధమని, వైసిపి పార్టీ వాళ్ళు చెప్పింది తప్పు అయితే కనీసం క్షమాపణకు చెప్పాలని మంత్రి వైసిపి నాయకులను డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం పంట భీమా చెల్లించకుండా రైతులను మోసం చేసిందని, పార్లమెంట్ లో కూడా దీనిపై చర్చ జరిగిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు నారా చంద్రబాబునాయుడు ధర్నా చేస్తే రైతులకు అప్పటికప్పుడు పరిహారం అందించారని ధరకే స్థిరీకరణ పేరుతో గత ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేదని, తమ కూటమి ప్రభుత్వం పొగాకు, మామిడి, ఉల్లి, కోకో తదితర రైతులకు 811 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటెర్వెన్షన్ పథకం కింద 811 కోట్ల రూపాయలు అందించామన్నారు. రాష్ట్రంలో ఈ-క్రాప్ 97 శాతం వరకు పూర్తి అయిందని, ఈ-క్రాప్ నమోదు కారణంగా ఏ రైతుకు పంట నష్ట పరిహారం చెల్లించడం ఆపలేదన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 6 నెలలకు పైగా పెట్టిన బకాయిలు 1670 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం వచ్చిన తరవాత రైతులకు చెల్లించామన్నారు. గత ప్రభుత్వ సమయంలో కేవలం 1. 43 లక్షల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి 7500 రూపాయలు మాత్రమే సహాయం చేసారని, కానీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 9. 13 లక్షల మంది కౌలు రైతులు రుణార్హత కార్డులు జారీ చేసి 10 వేల రూపాయలు చొప్పున రెండు విడతలలో 20 వేల రూపాయలు అందిస్తామనని మంత్రి పార్థసారధి చెప్పారు. ముఖ్యమంత్రి సాంకేతిక పరిజ్ఞానంతో తుఫాన్ తీవ్రతను ముందుగానే పసిగట్టి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారని, దాని కారణంగా పెను నష్టాన్ని తప్పించగలిగామన్నారు. గతంలో తుఫాన్ అనంతరం కూలిన చెట్లను తొలగించేందుకు వారం రోజులు సమయం పట్టేదని, కానీ మొన్న తుఫాన్ సమయంలో కూలిన చెట్లను గంట నుండి 2 గంటలలోనే తొలగించి, రవాణా సౌకర్యాలను పునరుద్ధరించారన్నాడు. అదేవిధంగా కూలిన విద్యుత్ స్తంభాలను 3 గంటలనుండి 24 గంటలలోగా ఏర్పాటుచేసి, విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించారన్నారు. జిల్లా కలెక్టర్లు, మంత్రులు తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలు చక్కగా చేసి, తుఫాన్ సమయంలో రైతులకు, ప్రజలకు ఎన్నో సేవలందించారన్నారు. వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి గురివింద కబుర్లు చెప్పి రైతులు, ప్రజలలో అభద్రతాభావాన్ని సృష్టించవద్దని మంత్రి పార్థసారధి హితవు పలికారు.

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S. No.756/2023
Between :
State Bank of India
Madhura Nagar Branch
Rep By Its Branch Manager
Madhura Nagar
Vijayawada.520011
--------Plaintiff
And
Yarabikki Bhaskara Rao
S/o Ramulu
R/o D.No: 19-05-13
School Street, Kamsalipeta,
Vijayawada - 520001
--------Defendant
పై నంబరు దావా వాది బ్యాంకు వారు మీపై రూ.1,39,255-00 లుకి మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పైకోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకునే నిమిత్తము ది.30-12-2025 వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు
డాక్టర్ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది
డాక్టర్ కడియాల బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజుపురం,
విజయవాడ-520010
సెల్ నెం: 9440320435
విజయవాడ
01-11-2025

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S. No.762/2023
Between :
State Bank of India
NRP Road Branch
Rep By Its Branch Manager
--------Plaintiff
And
Kanaparthi Solman
S/o Sangeetha Rao
R/o D.No: 19-14/1-193B,
Near S.S.R. Public School
Old R.R.Peta,Vijayawada-1
--------Defendant
పై నంబరు దావా వాది బ్యాంకు వారు మీపై రూ.9,37,918-16 పైసలుకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పైకోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకునే నిమిత్తము ది.10-12-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు
డాక్టర్ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది
డాక్టర్ కడియాల బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజుపురం,
విజయవాడ-520010
సెల్ నెం: 9440320435
విజయవాడ
01-11-2025

## నందిగామలో పేదలకు రగ్గులు చీరలు పంపిణీ



**పెడన,నవంబర్ 5 (వార్తాప్రభ) :** మొంథా తుపాన్ నేపథ్యంలో పేదలను ఆదుకునే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పెడన మండలం నందిగామ పంచాయతీ లో బుధవారం నాడు స్థానికంగా వున్న పేదలకు రగ్గులు చీరలు స్కూల్ పిల్లలకు స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. దావోజీపాలెం గ్రామానికి చెందిన అంకెం మురళీధర్ అంకెం అమలేష్ కుమారి వీటిని స్పాన్సర్ చేసారు. కీర్తిశేషులు అంకెం వెంకటపతి అంకెం రాజారావు అంకెం రామకోటేశ్వరావు అంకెం వరప్రసాద్ ల జ్ఞాపకార్థం వీటిని అందజేశారు. గ్రామసచివాలయం లోజరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు చినబాబు టీడీపీ సీనియర్ నాయకుడు పామర్తి వెంకటేశ్వరావు అనగాని అంకాలరావు అంకెం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## గూడు లేని బడుగు జీవులకు సాయం



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం తహసిల్దార్ మురళీకృష్ణ , వీఆర్వో సునీల్ కుమార్ లు తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ ఏలూరు కాల్వ గట్టు పై డేరాలు వేసుకుని నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు ( ఎరుకుల ) ఇరువురు తమ సొంత నిధులతో కొత్త బట్టలు కొనుగోలు చేశారు. ఈరోజు గ్రామపెద్దలు పిల్లా అనిత రామారావు , గుండపనేని ఉమావరప్రసాద్, కలపాల రాజబాబు, కలపాలనాని, అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, లంక అజయ్, గంగాధరావు, వీఆర్వో సునీల్ ఈవో హరికృష్ణ, వీఆర్ ఏ కోటేశ్వరరావు, పంచాయతీ గుమాస్తా ప్రసాద్ పలువురు కలిసి దుస్తులు పంపిణీ చేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి డాక్టర్ చప్పిడి



**కాకినాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** సీజనల్ వ్యాధులపై గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అలాగే ప్రభుత్వ నిర్వహించే వైద్య ఆరోగ్య కార్యకలాపాలలో ప్రతి గ్రామీణ వైద్యుడు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక ఎస్వీఎన్ గ్రాండ్ హోటల్ లో అలెంబిక్ కంపెనీ ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో ప్రసంగించారు. రూరల్ మెడికల్ ప్రాక్టీస్ సొసైటీ కార్యదర్శి శోభన్ బాబు కోశాధికారి దంగేటి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలాగే ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి మనకి అనేక పరిశ్రమలు తీసుకురావడం జరుగుతుందని అలాగే మెడికల్ కాలేజీలు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఆ విధంగా చేస్తే త్వరగానే మనకి కళాశాలు పూర్తవుతాయని పూర్వ జగన్ పాలనలో పేరుకి కాలేజీలు స్థాపించామని చెప్పడమే గాని ఎక్కడ అమలులోకి రాలేదని ఏదైనా సుమారు 28 మెడికల్ కాలేజీలు సంస్థలు అయితేనే మన తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీ రామారావు అలాగే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాత్రమే ఇవన్నీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే ఎంబిబిఎస్ సీట్లు కూడా త్వరలో పెరుగుతాయని గ్రామీణ వైద్యులు వారి పరిధి దాటి వైద్యం చేయరాదని అలాగే వైద్య విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డాక్టర్ చప్పిడి తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్ శ్రీనివాస్,సత్యనారాణ, లలిత కుమారి, సుజాత కమల శ్రీనివాస్,కె వి వి. సత్యనారాయణ,జిల్లాలని అనేక గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొని జయప్రదం చేశారు.

## అధునాతన నూతన బిల్డింగ్ లోకి డాక్టర్ పెరుగు మురళి కృష్ణ హాస్పిటల్

### -డాక్టర్ మురళీకృష్ణ అభినందించిన యాదవ ప్రముఖులు



**కనిగిరి,నవంబర్ 5 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా యాదవ సంఘం రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నటువంటి కనిగిరి నియోజకవర్గానికి చెందిన డాక్టర్ పెరుగు మురళి యాదవ్ కనిగిరి పట్టణంలోని పామూరు రోడ్ లో నిర్మించిన అదునాతన నూతన భవనంలో తన వైద్యశాలను ప్రారంభించారు.డా. మురళి కృష్ణ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సిరిపురం వెంకట్రావు యాదవ్, ఒంగోలు అమ్మవారి దేవస్థానం చైర్మన్ గోల్ల వెంకటేశ్వర్లు యాదవ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంటేరు నాగేశ్వరరావు యాదవ్, శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బొరిగోర్ల గాలయ్య యాదవ్, ఒంటేరు శ్రీనివాస్ యాదవ్ తదితరులు మరియు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ, యాదవ ప్రముఖులు ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని డాక్టర్ పెరుగు మురళి యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

# ప్రపంచ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం 2025






**విజయవాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచవ్యాప్తంగా సామాజిక మార్పు, న్యాయం మరియు స్థిరమైన అభివృద్ధికి కృషి చేస్తున్న ఆవిష్కర్తల కృషిని గుర్తించేందుకు నవంబర్ 8న "గ్లోబల్ సోషల్ ఇన్నోవేషన్ డే 2025" ("అంతర్జాతీయ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం") దేశవ్యాప్తంగా జరుపుకోనున్నట్లు ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త ఎలమందల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం విజయవాడలోని గాంధీనగర్ లోని పద్మావతి ఫంక్షన్ హాల్లో "గ్లోబల్ సోషల్ ఇన్నోవేషన్ డే 2025" ("అంతర్జాతీయ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం") సందర్భంగా హెల్ప్ సంస్థ మరియు క్యాటలిస్ట్ నౌ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ఈ రోజు నుంచి 9 వ తేదీ వరకు జరుపుకోనున్నట్లు తెలుపుతూ ఈ కార్యక్రమం ద్వారా సామాజిక ఆవిష్కరణల ప్రాధాన్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, నీటి వనరులు, విద్యా అవకాశాలు, సామాజిక న్యాయం వంటి రంగాల్లో మార్పు తీసుకొస్తున్న నాయకులను ముఖ్యంగా కమ్యూనిటీ స్థాయి నుంచి నాయకులను కూడా గుర్తించడం ప్రధాన లక్ష్యం అన్నారు. క్యాటలిస్ట్ నౌ ఇండియా చాప్టర్ ఈ ఏడాది ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఉన్న సామాజిక ఆవిష్కర్తలను కలిపే ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా స్థానికంగా ఉన్న వివిధ సామాజిక సమస్యలపై స్పందించి మార్పు తీసుకొస్తున్న వ్యక్తుల కథలను సోషల్ మీడియా ద్వారా ప్రజలతో పంచుకుంటారు. ఈ నవంబర్ నెలంతా ఈ కథలు ఆన్లైన్లో ప్రచారం చేయనున్నారు. క్యాటలిస్ట్ 2030 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి మరియు హెల్ప్ సంస్థ కార్యదర్శి రామమోహన్ నిమ్మరాజు మాట్లాడుతూ, క్యాటలిస్ట్ 2030 అనేది ప్రపంచవ్యాప్తంగా తమ తమ ప్రాంతాల్లో స్థానికంగా గుర్తించిన సామాజిక సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న లేదా అలాంటి సామాజిక రుగ్మతలను రూపు మాపేందుకు సహాయ సహకారాలను అందిస్తున్న చిన్న చిన్న వ్యాపారులు, ఆవిష్కర్తలు, మరియు సమాజ నాయకుల సమూహం. "క్యాటలిస్ట్ 2030 ఒక ఉద్యమంగా మొదలై ఇప్పుడు సామాజిక ఆవిష్కరణ రంగంలో ఒక శక్తిగా మారిందన్నారు. వీరి లక్ష్యం సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్ డి జి ఎస్) సాధనకు ప్రజా కేంద్రిత, సమాజ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడం. ప్రభుత్వాలు, వ్యాపారాలు, సమాజాలతో కలిసి వ్యవస్థాత్మక మార్పు సాధించడమే వీరి సంకల్పం. ఈ "గ్లోబల్ సోషల్ ఇన్నోవేషన్ డే" ("అంతర్జాతీయ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం") ద్వారా సామాజిక ఆవిష్కరణ రంగంలోని వ్యక్తుల సమూహాన్ని గౌరవించేందుకు ప్రారంభించబడింది. విముక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మనం మన కమ్యూనిటీని గౌరవించుకొందాం. మీరు నమ్మే మార్పుకు కారణమైన వ్యక్తులను, ఆ మార్పు కోసం వారు చేపట్టిన కార్యక్రమాన్ని ట్యాగ్ చేసి, ఫార్వర్డ్ చేయండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రభుత్వాలు, స్థానిక వ్యాపారులు, అందరు కలిసినప్పుడు వ్యవస్థాత్మక మార్పు సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ దినోత్సవం సామాజిక ఆవిష్కరణ సమాజానికి ఒక వేదిక. మీ సమాజంలోని మార్పుకు కృషి చేసిన లేదా సహకరించిన సాధకులను సోషల్ మీడియాలో ట్యాగ్ చేసి, వారి కథలు, చిత్రాలు, వీడియోలను పంచుకోండన్నారు. ప్రభుత్వ అధికారులు, నాయకులు, గ్రామ లేదా జిల్లా స్థాయి సమాజ సేవకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు లేదా యువత ఎవరైనా ఏ విధమైన సామాజిక మార్పుకు తోడ్పడినా, లేదా సహకరించినా కూడా వారి కృషిని ప్రోత్సహించండి. ఈ కథలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, బృందాలకు ప్రేరణనిస్తాయని మేము ఆశిస్తున్నాం ప్రముఖ వ్యాపార వేత్త కృష్ణా రావు మాట్లాడుతూ స్థానిక సమాజంలోని చిన్న చిన్న వ్యాపారులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పరిష్కారాలను అభివృద్ధి చేస్తే, వారికి స్వంతత్ర భావం మరియు గొప్పదనం వస్తుంది. ఇది బాధ్యతాయుత పౌరులను తయారు చేస్తుంది, వారు తమ సమాజం లోని సమస్యలను మాత్రమే కాకుండా, ఇతర సమస్యల పరిష్కారాలకూ మార్గదర్శకులుగా మారతారు. దీని ద్వారా సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్.డి.జి. ఎస్.) సాధించడంలో సహకారం లభిస్తుందన్నారు. స్థానికంగా ఉన్న సమాజంలోని వ్యాపారులు చిన్న స్థాయిలో ప్రారంభిస్తారు, ఎందుకంటే వారు తమ సమాజంలో ఉన్న ఒక సమస్యను పరిష్కరిస్తున్నారు. వారు ఆలోచనాత్మకంగా, ప్రయోగాల ద్వారా, స్థిరమైన మరియు మూల కారణాలను పరిష్కరించే వ్యూహాలను అభివృద్ధి చేస్తారు. ఇది వ్యవస్థాత్మక మార్పుకు దారితీస్తుంది. ఈ దినోత్సవం లో భాగంగా పౌరులు, యువత, ప్రభుత్వ ప్రతినిధులు మరియు సామాజిక నాయకులు తమ సమాజంలోని సామాజిక మార్పు సాధకుల కథలను సోషల్ మీడియాలో పంచుకోవాలని క్యాటలిస్ట్ నౌ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ విభాగం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పట్టణం లోని ప్రముఖ వ్యాపార వేత్తలు, సమాజ సేవకులు, హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ పవన్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి.భాస్కర రావు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణ భద్రతా ఏర్పాట్లు పరిశీలన..



**కాకినాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థాన పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న కార్తీక పౌర్ణమి గిరి ప్రదర్శన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ స్వయంగా పరిశీలించారు. దేవస్థాన పరిసర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సమాచార ప్రసారం, సేవా దళాల నియామకం వంటి అంశాలను సమీక్షించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఎస్పీ బిందుమాధవ్ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారికి పూజ చేసుకుని దర్శించుకున్నారు. ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా సుమారు రెండు లక్షలమంది భక్తులు గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సాఫీగా గిరి ప్రదర్శన పూర్తి చేయగలిగేలా పోలీసు శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. అన్నవరం పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో అదనపు పోలీసు సిబ్బందిని నియమించారు. సివిల్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, మహిళా పోలీసు సిబ్బంది, కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయంతో భద్రతా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. గిరి ప్రదర్శన సమయంలో భారీ వాహనాల ప్రవేశం నిషేధం విధించారు. భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. రహదారులపై వాహనాలు నిలిపివేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు. వాహనాల రాకపోక సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ సిబ్బందిని వ్యూహాత్మక పాయింట్లలో నియమించారు. గిరి ప్రదక్షిణ మార్గాలను స్పష్టంగా గుర్తించే సైన్ బోర్డులు, మార్గదర్శక సూచనలు ఏర్పాటు చేశారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా భక్తులకు మార్గదర్శక సమాచారం అందిస్తున్నారు. సేవా దళాలు మరియు వాలంటీర్లు ద్వారా భక్తులకు తాగునీరు, వైద్య సహాయం, మార్గదర్శక సమాచారం వంటి సౌకర్యాలు అందిస్తున్నారు. ఫైర్ సర్వీస్, అంబులెన్స్, రక్షణ బృందాలు తగిన సంఖ్యలో సిద్ధంగా ఉంచబడ్డాయి. అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్ 24 గంటలపాటు కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం క్విక్ రెస్పాన్స్ టీమ్ (QRT) సిద్ధంగా ఉంది. "కార్తీక పౌర్ణమి గిరి ప్రదర్శనలో పాల్గొనే భక్తులు శాంతియుతంగా, క్రమపద్ధతిగా ప్రవర్తించాలని, పోలీసు శాఖ సూచనలు తప్పక పాటించాలని ఎస్పీ సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైన పక్షంలో భయపడకుండా సమీప పోలీసు సిబ్బంది సహాయం పొందాలన్నారు. భక్తుల భద్రత, సౌకర్యం కోసం కాకినాడ జిల్లా పోలీస్ విభాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు."ఈ కార్యక్రమములో ఎఆర్ అడిషనల్ ఎస్పి ఎస్. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి కె.వి. సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు,ఎఆర్ డిఎస్పీ వి శ్రీహర్రావు పాల్గొన్నారు. ,సీఐలు-9,ఎస్సైలు-26 మరియు సిబ్బంది 425 మొత్తం 460 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ గంగా పార్వతీ సమేత కోండేశ్వరస్వామి ప్రత్యేక అభిషేకాలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) :** పరమ పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా బాపులపాడు మండలం వీరవల్లీ గ్రామంలో స్వయం భూ గా కొలువైన శ్రీ గంగా పార్వతీ సమేత కోండేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున నుంచే అర్చకులు కుందుర్తి మురళీ శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో స్వామి వారికి విశేషమైన అభిషేకాలు నిర్వహించారు. వీరవల్లి తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుంటున్నారు. కార్తీకమాసం నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు ఒక్క కార్తీకపౌర్ణమి రోజున శివాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించిన దీపారాధన చేసిన జ్వాలా తోరణోత్సవాన్ని దర్శించటం వల్ల విశేషమైన ఫలితాలు లభిస్తాయిని మరియు కార్తీక పౌర్ణమి నాడు పరమశివుని మదిలో ధ్యానించిన సమస్త దోషాలు నశించి సకల శుభాలు చేకూరుతాయని వేద పండితులు తెలియజేశారు.

## ఇక ఫోన్ లోనే పోస్టల్ సేవలు.. డాక్ సేవా యాప్ ఆవిష్కరించిన పోస్టల్ శాఖ




**గన్నవరం,నవంబర్ 5 (వార్తాప్రభ) :** తపాలా సేవలను ప్రజలకు మరింత చేరువచేసే లక్ష్యంతో ఇండియాపోస్ట్ మార్పులు చేస్తోంది. శరవేగంగా సేవలు అందించేందుకు కొత్తయాప్ను ప్రవేశపెట్టింది. తపాలాశాఖ మొత్తం సేవలన్నీకూడా స్మార్ట్ఫోన్ ద్వారానే వినియోగించుకునేలా డాక్సేవ పేరిట యాప్ను విడుదల చేసింది. ఇక పోస్టాఫీస్ మీజేబులోనే అన్న నినాదంతో పోస్టల్ శాఖ తన ఎక్స్ ఖాతాలోకూడా పోస్టుచేసింది. పార్సిల్ ట్రాకింగ్, పోస్టేజి కాలిక్యులేషన్, ఫిర్యాదుల నమోదు, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందవచ్చు స్పీడ్పోస్టు, మనీ ఆర్డర్ వివరాలను చెక్ చేసుకోవచ్చు. దేశీయ అంతర్జాతీయ పార్శిల్ సేవలకు ఎంత ఛార్జి అవుతుందో తక్షణమే లెక్కించుకోవచ్చు. స్పీడ్పోస్టు, రిజిస్టరుపోస్టు, పార్సిల్ బుకింగ్ సేవలు గంటల తరబడి లైన్లో ఉండాల్సి అవసరంలేకుండా యాప్ ద్వారానే పూర్తి చేయవచ్చు. కార్పొరేట్ కస్టమర్లకోసం ప్రత్యేక యాక్సెస్ను కూడా ఏర్పాటుచేసారు. ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్లో డాక్ సేవా యాప్ అని టైప్చేసి డౌన్లోడ్చేసుకోవచ్చు. మొబైల్లో యాప్ డౌన్లోడ్ అయ్యాక ఈమెయిల్ ఐడి, లేదా మొబైల్ నంబరుతో రిజిస్టరుఅవ్వాలి. ఒకసారి లాగిన్ అయి సేవలు పొందవచ్చు.

## సునీత అంతోని వారి పుణ్యక్షేత్రంలో వైభవోపేతంగా తొమ్మిది మంగళవారోత్సవాలు



**గన్నవరం,నవంబర్ 5 (వార్తాప్రభ) :** కేసరపల్లి గ్రామంలో పునీత అంతోని వారి పుణ్యక్షేత్రంలో క్రిస్మస్ సందర్భంగా తొమ్మిది మంగళవారోత్సవాల భాగంగా రెండవ మంగళవారం దివ్యబలిపూజను విజయవాడ పీఠాధిపతులు శ్రీ శ్రీ తెలుగతోటి జోసఫ్ రాజారావు దివ్య బలి పూజను సమర్పించారు ఇటలీ దేశము లో పాదువపురం నుండి పునీత అంతోని వారి ప్రధాన దేవాలయ నుండి తీసుకుని వచ్చిన అద్భుత అంతోని వారి స్వరూపాన్ని దేవాలయంలో ప్రతిష్టించారు. పునీత అంతోని వారి జీవితం ఎంతోమందికి ఆదర్శనీయమైనదని క్రీస్తు ప్రభువు తెలిపిన విధంగా మలుచుకున్నారని ప్రభువు పట్ల అంకితభావం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ అందరితో కలిసి మెలిసి ఉండాలని తెలియజేశారు. విజయవాడ మేత్రాసనం లో కేసరపల్లి విచారణ మొట్టమొదటిగా అంతోని వారి పుణ్యక్షేత్రం ఏర్పడటం శుభ తరుణమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో దేవుని ప్రార్థిస్తూ ఈ పుణ్యక్షేత్ర అభివృద్ధికి తోడ్పడాలని కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దివ్య బలి పూజలో విజయవాడ మేత్రాసన పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ రెవ.ఫాదర్ భావన విజయరాజు , సోషల్ సర్వీస్ సెంటర్ రెవ.ఫాదర్ డైరెక్టర్ సునీల్ వివిధ విచారణలకు చెందిన గురువులు, కేసరపల్లి విచారణ కర్తలు నూతలపాటి కిషోర్ ఈ దివ్యబలిపూజలో పాల్గొన్నారు. ఈ పుణ్యక్షేత్రం లో గన్నవరం,అజ్జంపూడి, కొండపావులూరు, ముస్తాబాద, ఉప్పులూరు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మరియదళ సభ్యులు, యువతీ యువకులు, ఉపదేశులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాగిత



**పెడన,నవంబర్ 5 (వార్తాప్రభ) :** పెడన నియోజవర్గం గూడూరు మండలం గూడూరు గ్రామంలో పౌర సరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ... రైతును రాజును చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ? పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని గూడూరులో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు. రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. ధాన్యం మిల్లుకు వెళ్లిన 48 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసి చైర్మన్ పోతన స్వామి మండల తహసీల్దార్ డి. రాజ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి శివ రామకృష్ణ జనసేన బీజేపీ మండల అధ్యక్షులు దాసరి సాయి రాం కోలపల్లి రజిని,కొరియర్ శ్రీను ఎన్ ఏ బేగ్, పోతన రామోజీ కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సమ్మిట రాఘవ ప్రసాద్, మత్తి సుబ్రమణ్యం, మురాల ధనుష్ ఎజ్జు శివాజీ,సుంకర రవి శయన సోమయ్య, పుప్పాల భద్రయ్య, అట్లూరి శ్రీను పుప్పాల సురేష్, కాట్రేడ్డి నాగ మురళి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కంకిపాడులో మాల ధారణ చేసిన స్వాములకు నిత్యాన్న ప్రసాదం





**కంకిపాడు,నవంబర్ 5 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లాక్ రోడ్డులో గొడవర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, అన్నె శివరామ్ ప్రసాద్ (నాని), ఆధ్వర్యంలో మాల ధరించిన స్వాములకు నిత్య అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి మాల ధారణ చేసిన అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవాని మాలలు వేసుకున్న స్వాములకు ప్రతిరోజు అన్నప్రసాదాన్ని పెడుతున్నట్లు తెలిపారు, అదేవిధంగా ఈ సంవత్సరం స్వాములికి అక్టోబర్ 22 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు సుమారు 70 రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని మాల ధారణ చేసిన స్వాములు సద్వినియోగపరుచుకోని ఆశీం-ర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగినేని రమణ, గురుస్వామి గుజ్జుల కోటేశ్వరరావు, నాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు చిన్న శ్రీశైలం యాదవ్ ని , ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు , సమాజ్ వాదీ పార్టీ నాయకులు కళ్యాణ్ , నజీర్ భాష , రవి మొదలగు వారు...

**-హైదరాబాద్,నవంబర్ 5 (వార్తాప్రభ) :**

# మహిళల రక్షణకే షీ టీంలు!!

**వేధింపులకు గురైతే 6303923700 నంబర్‌కు ఫిర్యాదు చేయాలి**

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** మహిళల, బాలికల రక్షణే షీ టీం ధ్యేయమని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ మేరకు బుధవారం సిపి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, మహిళల రక్షణ కోసం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలు, జన సమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీం నిరంతరం ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఎవరైనా ఆన్‌లైన్‌ల ద్వారా మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం అందించాలని ప్రకటనలు వివరాలను తెలియజేశారు. మహిళలు, విద్యార్థులు ప్రతీ ఒక్కరు భయ పడకుండా సమస్యలు తలెత్తినప్పుడు షీ టీంను సంప్రదించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచి న్యాయం చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 5, (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీడిమెట్ల వాసులు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆద్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "వల్లాల నవీన్‌యాదవ్" ని భారీ మెజారిటీతో గెలిపించాలని హాబీబ్, ఫాతిమా నగర్ లో ఇంటి ఇంటికి కల పత్రాలు పంచుతుప్రచారం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు. పాల్గొన్నారు.



# మహానేత "కె.ఎం.పాండు" కు ఘన నివాళి....



**కుత్బుల్లాపూర్, నవంబర్ 5, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ చింతల్ ప్రధాన రహదారిలోని కెఎం. పాండు మార్గ్ లో నిర్వహించిన కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కెఎం.పాండు 7వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన తనయుడు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ బాపూ కె.ఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తన జీవిత పర్యాంతం కుత్బుల్లాపూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేసిన మహోన్నత నాయకులు, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన చిరస్మరణీయ నేత కెఎం.పాండు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో నాడు కుత్బుల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న పాండు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ అయిన "జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఏర్పాటుచేయించి అభివృద్ధి చేసిన ఘనత పాండు కు దక్కుతుందన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే అందరికీ విద్యా అందించాలని, నిరుపేదల విద్య కోసం అనునిత్యం తపించిన నాయకులు కె.ఎం.పాండు అని అన్నారు. ఆశయ సాధనలో భాగంగానే ఒకేషనల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. నేడు కుత్బుల్లాపూర్ లోని ఎంతోమంది నాయకులు కుత్బుల్లాపూర్ పాఠశాలలోనే విద్యనభ్యసించారన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 5, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 125 - గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ - ఏ నూతన సంక్షేమ సంఘం సభ్యులు చింతల్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ నూతన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్షేమ సంఘాలు ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అభివృద్ధి అనేది నిత్యం జరిగే ప్రక్రియని కాలనీలో ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించడంలో నూతన సంక్షేమ సంఘానికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, చందు ముదిరాజ్, నూతన అధ్యక్షులు చంద్ర గౌడ్, ప్రధాన కార్యదర్శి రజాక్, ఉపాధ్యక్షులు వీరేష్ గౌడ్, అజ్మత్, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజలింగం గౌడ్, ఆంజనేయులు, కిషోర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా " శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నవగ్రహ పునఃప్రతిష్టాపన" మహోత్సవం...

**కుత్బుల్లాపూర్, నవంబర్ 5, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన నవగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ ఏకామ్రనాథ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అతి మహిమాన్వితమైన ఏకామ్రనాథ స్వామి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. భక్తి, శ్రద్ధలతో నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించినట్లయితే విఘ్నాలు తొలగి శాంతి, సుఖ సంతోషాలు లభిస్తాయన్నారు. అంతకముందు నవగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ కు రుత్వికులు మహా పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మధు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, చింతల్ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కాలనీ వాసులు శ్రీధర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు





**శేరిలింగంపల్లి,నవంబర్ 5 (వార్తాప్రభ):**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ దేవాలయం లో జరిగిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మరియు అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు,ఉప్పలపాటి శ్రీకాంత్,ఈఓ సత్యనారాయణ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,భక్తులు, మరియు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెక్రటేరియట్‌లో సుదర్శన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ శుభాకాంక్షలు



**కామారెడ్డి/ హైదరాబాద్: నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి ని సెక్రటేరియట్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మనలా మోహన్ రెడ్డి తదితరులు.


## ప్రకటన

**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

O. S. No. 158 / 2024

Between:

జంగం సాయిరాణి, R.P.రత్నారావు & మరియొకరు ---వాదులు

మరియు

దమ్ము వివేకామణి & అదర్స్ ----ప్రతివాదులు

TO.,

**5వ, 12వ, 13వ ప్రతివాదుల అడ్రస్ :**

5) జంగం/గోది శాంత కుమారి, w/o.G.బాబ్జి, R/o.ఫ్లాటునెం. 315, విజయాటవర్స్, నాగార్జున నగర్ కాలనీ, అమీర్ పేట,హైదరాబాద్.

12) గోది దీప్తి, D/o.G.బాబ్జి, R/o.ఫ్లాటు నెం. 315,విజయాటవర్స్, నాగార్జున నగర్ కాలనీ, అమీర్‌పేట, హైదరాబాద్.

13) గోది రమ్య కృష్ణ, D/o.G.బాబ్జి, R/o.ఫ్లాటునెం. 315, విజయాటవర్స్, నాగార్జున నగర్ కాలనీ, అమీర్ పేట, హైదరాబాద్.

పై నెంబరు దావా లో 5వ, 12వ, 13వ ప్రతివాదులు అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది .27.11.2025 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకుపై కోర్టు వారి యె దుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)**

**వాయిదా తేది :27.11.2025**

**లంకిశెట్టి బాలాజీ M.A.B.L.,**

**వాదుల తరపున న్యాయవాది,మచిలీపట్నం.**


# చందానగర్ లో క్రాస్వాక్ ఏర్పాటు చేయండి

**ఏసీపీకి తాడిబోయిన రామస్వామి యాదవ్ వినతి**





**శేరిలింగంపల్లి,నవంబర్ 5 (వార్తాప్రభ):**కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్యను మరియు సర్కిల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి ను కలిసి,హైదరాబాద్.ఎన్ హెచ్-65 పూనా,బొంబాయి హైవే రోడ్డు మీద చందానగర్ లో క్రాస్వాక్ ఏర్పాటు చేయాలని తాడి బోయిన రామస్వామి యాదవ్ వినతి పత్రం సమర్పించడం జరిగింది.చందానగర్ వాసులు రోడ్డుకు ఇటు నుంచి అటువైపు గాని,అటు నుంచి ఇటువైపు గాని రావడానికి,పోవడానికి, వృద్ధులు, మహిళలు,విద్యార్థినీ విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారు.వారి అవస్థలను దృష్టిలో ఉంచుకొని,క్రాస్వాక్ ఏర్పాట్లు చేయవలసిందిగా కోరడమైనది.వారు సానుకూలంగా స్పందించి, త్వరలో చర్యలు చేపడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలం శ్రీను పాల్గొన్నారు.

# రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి.

**ఆదిలాబాద్ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి).** పట్టణంలో కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్.యు.బి),ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి) నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయల శంకర్‌తో కలిసి రైల్వే, రహదారులు, భవనాలు,మున్సిపల్,విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా కేంద్రంలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఆర్.యు .బి,ఆర్‌ఓబిప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.94 కోట్ల వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భూసేకరణ,సాంకేతిక అనుమతులు తుది దశలో ఉన్నాయని

వార్తా ప్రభ

# హైదరాబాద్

## తెలంగాణలో మూడో రోజు కూడా ప్రైవేట్ కళాశాల బంద్

**హైదరాబాద్ ,నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణలో మూడో రోజు కూడా ప్రైవేట్ కాలేజీల బంద్ కొనసాగుతోంది. ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాలంటూ విద్యాసంస్థలు సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కాగా నేటితో ఆ సమ్మె మూడో రోజుకు చేరుకుంది. సెమిస్టర్ పరీక్షలను సైతం ఫార్మసీ కాలేజీలు బహిష్కరించాయి. మరోవైపు రీఎంబర్స్ మెంట్ సంస్కరణల కోసం ప్రభుత్వం ఓ కమిటీని వేసింది. ఆ కమిటీ కాలయాపన చేయవద్దని కాలేజీ యాజమాన్యాలు ఆందోళన చేస్తున్నాయి. 50శాతం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఈ విషయంపై స్పందించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశాయి. ఇదిలా ఉంటే సోమవారం నుండి కాలేజీలు బంద్ లో పాల్గొంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2వేలకు పైగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు, పీజీ కాలేజీలు, డిగ్రీ కాలేజీలో బంద్ లో పాల్గొంటున్నాయి. దీంతో ప్రభుత్వం కాలయాపన చేస్తే విద్యార్థులు నష్టపోతారని వెంటనే బకాయిలు చెల్లించాలంటూ విద్యాసంఘాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి.

## భళా రాజు నాయక్!!

**సేవకు ప్రతిరూపంగా మాజీ సర్పంచ్**

**ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆపన్న హస్తం**

**బామ్లా నాయక్ బాద్ షా అంటూ పలువురి కితాబు**



**పెద్దపల్లి/ పాలకుర్తి: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**భళా రాజు నాయక్ అని పెళ్లికి వచ్చిన వారందరూ చప్పట్లతో ఘనంగా ప్రశంసలు కురిపించారు. వివరాల్లోకి వెళితే..... పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్ గత పది సంవత్సరాలుగా ప్రతి ఆడబిడ్డ పెళ్లికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ గొప్ప మానవతా హృదయాన్ని చాటుకుంటున్నారు. పదుల సంఖ్యలో వివాహాలకు ఆర్థిక సహాయం చేశారు. తాజాగా బుధవారం బదావత్ అమర్ సింగ్ లలిత కుమార్తె సౌమ్య వివాహానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్ మనస్సును బామ్లా నాయక్ బాద్ షా అంటూ పలువురు కితాబు ఇవ్వడం కొస మెరుపు.

## జర ఆలోచన చేయండి!!

**● ప్రజా సమస్యలు పరిష్కరించండి ● గుంతల రోడ్లు సరి చేయండి ● కాళ్లు, చేతులు విరుగుతున్నాయి ● సామాజిక కార్యకర్త కటుకు ప్రవీణ్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**జర ఆలోచన చేయండి అంటూ సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు బుధవారం సామాజిక కార్యకర్త కటుకు ప్రవీణ్ విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. విటల్ నగర్ పార్క్ ఎదురుగా ఉన్నటువంటి రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి అనేక ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిపోయినది అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు వివరాలను తెలిపారు. కాళ్లు, చేతులు విరుగుతున్నాయి, వీలైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరించండి అని రహదారుల నిర్మాణం చేపట్టండి అని విజ్ఞప్తిపత్రంలో డిమాండ్ చేసినట్లు ప్రవీణ్ వివరాలను తెలియజేశారు.

## గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయండి...

**కలెక్టర్ను కలిసిన చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణ కుమారి...**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి),** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంధాలయాభివృద్ధి తో పాటు జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం కలెక్టర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయంలో అనేక మౌళిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయాల అభివృద్ధికి స్థల సేకరణ అవసరం ఉందని అన్నారు. గ్రంధాలయాలను అభివృద్ధి పర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ధ వడే వారికి, పాఠకులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంధాలయాల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ను కలిసి వారిలో అఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ కి వైసీపీకి ఈ మాత్రం చాలునా ?

వైసీపీ అధినేత జగన్ ఈ మధ్య కాలంలోనే జనంలోకి వస్తున్నారు. అది కూడా ఇష్యూ బేస్డ్ గానే సాగుతోంది. ఎక్కడైనా ప్రజా సమస్యలు ఉంటే అక్కడికి వెళ్తున్నారు అలా పరామర్శల పేరుతో పర్యటనలు చేస్తున్నారు.రాజకీయాల్లో అతి విశ్వాసం తగదు, కానీ అత్యాశలు మాత్రం ఉండాలి. ఎందుకంటే ఎంత పెద్ద లక్ష్యం పెట్టుకుంటే అందులో సగం సాధించినా సక్సెస్ అయినట్లే. వైసీపీ విషయం తీసుకుంటే ఆ పార్టీ లక్ష్యాలు అందరికీ తెలిసిందే. మరోసారి ఏపీలో అధికారం అందుకోవాలని. అయితే దాని కోసం పార్టీ ఎంచుకుంటున్న వ్యూహాల మీదనే చర్చ సాగుతోంది. పార్టీ యాక్షన్ ప్లాన్ అయితే ప్రత్యర్థుల మాటలలో కానీ విమర్శలలో కానీ చెప్పాలీ అంటే అప్పుడప్పుడు వైసీపీ జగన్ మెరుస్తున్నారుట.వైసీపీ అధినేత జగన్ ఈ మధ్య కాలంలోనే జనంలోకి వస్తున్నారు. అది కూడా ఇష్యూ బేస్డ్ గానే సాగుతోంది. ఎక్కడైనా ప్రజా సమస్యలు ఉంటే అక్కడికి వెళ్తున్నారు అలా పరామర్శల పేరుతో పర్యటనలు చేస్తున్నారు. గత నెలలో తమ పార్టీ ఇచ్చిన ఆందోళనల కార్యక్రమాల్లో భాగంగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని మాకవరపాలెం లో మెడికల్ కాలేజీని ఆయన సందర్శించారు. ఇపుడు చూస్తే ఆయన క్రిష్ణా జిల్లాలోని పెడన నియోజకవర్గంలో పర్యటించారు. ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ సందర్భంగా పంటలు నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగానే ప్రభుత్వం మీద విమర్శలు చేశారు.జగన్ వస్తే జనాలు వస్తున్నారు అని వైసీపీ నేతలు చెబుతున్నారు పార్టీ వారు ఒక వైపు ఉంటారు. స్థానికంగా తమ ప్రాంతానికి వచ్చేటపుడు చూసేందుకు జనాలు ఎటూ ఉంటారు దాంతో జగన్ పర్యటనలు జనంతో బాగానే సాగుతున్నాయి. ఇలా జనం వైసీపీ వెంట ఉన్నారు అన్నది వైసీపీని మురిపిస్తోంది. ఇక దీంతో పాటుగా నెలకో మీడియా మీట్ ని జగన్ నిర్వహిస్తున్నారు. ఈ విధంగా ఏణ్ణర్ధం కాలం అయితే వైసీపీ గడిపేసినట్లు అయింది. మొత్తానికి చూస్తే ఇదేదో బాగానే ఉంది అనిపిస్తోంది అని ఫ్యాన్ పార్టీకి అనిపిస్తోంది కానీ తెలుగుదేశం నేతలు మాత్రం ఇది భ్రమలలో విహరిస్తున్నట్లుగానే ఉంది అని సెటైర్లు పేల్చుతోంది.వైసీపీ కాదు కానీ ఏ రాజకీయ పార్టీకి అయినా అనేక ఫ్లాట్ ఫారాలు ఉంటాయి. మీడియాతో పాటు జనంలోకి వచ్చి నిర్వహించే సభలు ఆందోళనలు, ప్రజా ప్రతినిధులకు చట్ట సభలు ఇలా ఉంటాయి. వైసీపీ అయితే ఈ వేదికలను ఉపయోగించుకోవడం లేదు అని అంటున్నారు ముఖ్యంగా వైసీపీకి మైలేజ్ రావాలి అన్నా రాజకీయంగా గ్రాఫ్ పెరగాలి అన్నా అసెంబ్లీకి వెళ్ళాల్సి ఉంటుందని మేధావుల నుంచి అంతా సూచిస్తున్నారు అయితే వైసీపీ పెద్దలు మాత్రం ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి అని అంటున్నారు. ఇక జనంలోకి విరివిగా వెళ్ళాల్సిన కర్తవ్యం అధికార పక్షం కంటే విపక్షానికే ఎక్కువగా ఉంటుంది. కానీలో రివర్స్ అన్నట్లుగా అధికార పక్షమే ఎక్కువగా జనంతో కనిపిస్తోంది అన్నది కూడా ఉంది.ఏపీకి అపుడపుడు వచ్చే జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు అని మంత్రి నారా లోకేష్ హాట్ కామెంట్స్ చేశారు. ఆయన ఒక వేలు మా మీదకు చూపిస్తే నాలుగు వేళ్ళు ఆయన వైపు చూపిస్తున్నాయని తెలుసుకోవాలని అన్నారు. మొంథా తుఫాన్ వేళ సీఎం నుంచి దిగువ స్థాయి ఉద్యోగి వరకూ అంతా రోజంతా పనిచేస్తేనే తుఫాన్ ప్రమాద తీవ్రతను తగ్గించగలిగామని లోకేష్ చెప్పారు. అయితే విపక్ష నేత మాత్రం విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తాము కష్టపడుతూ ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం పాటు పడుతున్నామని నారా లోకేష్ చెప్పారు. ఇలా అపుడపుడు వైసీపీ జనంలోకి వస్తోంది అన్న మాటలు ప్రత్యర్థి అన్నారని కాదు వైసీపీ కూడా అంతర్మధనం చేసుకోవాల్సి ఉందని అంటున్నారు.

## షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

### షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ సారమ్మ పిలుపు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం (నవంబర్ 7 న,)జరగనున్న ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ సారమ్మ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసుపత్రిలో హెచ్సీజీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో నవంబరు 7వ తేదీన అనగా ఈ శుక్రవారం నాడు గర్భాశయ ముఖద్వారా క్యాన్సరు పరీక్షలు నిర్వహించబడుతుందని, ఈ పరీక్షలు 25 సంవత్సరం నుండి 45 సంవత్సరముల వారికి చేపట్టడం జరుగుతుందని గర్భిణీలు, బాలింతలు ఉన్నవారు ఈ పరీక్షలు చేయించుకోవాలని,ఇలాంటి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు రుతుక్రమంలో ఉన్నవారు రుతుస్రావం అవుతున్న వారికి ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. అర్హులైన ప్రతి స్త్రీ ఈ సదవకాశంలో వినియోగించు కోవలసిందిగా సారమ్మ కోరారు.

## కొండలా ఉండాలి!



అడ్డంకులు వచ్చినా
సునామీలు తెచ్చినా
ఏమాత్రం భయపడకు
పిరికివాడవు కాబోకు
అసాధ్యంగా తోచినా
మదిలో భయం పుట్టినా
గమ్యం చేరు వరకు
ఎక్కడా విశ్రమించకు
పరిస్థితులు మారినా
ఓటమి వెక్కిరించినా
ఉండాలి నిశ్చింతగా
ధైర్యమే ఊపిరిగా
బంధువులు దూరమైనా
మాటలతో పొడిచినా
చలించని కొండ వోలె!
జీవితాన ఉండ వలె!

-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# సెల్ఫ్ డిఫెన్స్ మరియు శక్తి యాప్ ఉపయోగాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు

### శక్తి" యాప్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలు...






**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు , బాలికల యొక్క రక్షణ కొరకు కల్పిస్తున్న మహిళా చట్టాలను గురించి మహిళలకు, విధ్యార్థినీ విద్యార్ధులకు శక్తి యాప్, 112 (అత్యవసర సేవలు), 1930 (సైబర్ మోసాల నివేదికల కోసం), 1098 (బాలల హెల్ప్‌లైన్), 181 (మహిళల హెల్ప్‌లైన్), 1073 (ట్రాఫిక్ సమాచారం కోసం), 101 (ఫైర్ ఎమర్జెన్సీ) వంటి కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించాలనే సదుద్దేశంతో పోలీసులు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. ఈ నేపద్యంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత , మహిళా పోలీసు స్టేషన్ ఎ.సి.పి. టి.దైవ ప్రసాద్ పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం బృంధాలు నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు మరియు స్కూల్స్, కళాశాలలలో బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాల గురించి శక్తి యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి బుధవారం వివరించారు. శక్తి టీం బృంధాలు నగరంలోని వివిద స్కూల్స్ లలో విద్యార్థినీ విద్యార్థులకు ఆపద సమయాలలో ఏ విధంగా సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలి మరియు శక్తి యాప్ అనేది అక్రమార్కుల పాలిట ఆయుధంగా మారుతుందని, మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు యువతులకు శక్తి యాప్ వలన ఉపయోగాలను తెలియజేసి వారి ఫోన్ లలో శక్తి యాప్ లను డౌన్ లోడ్ చేయించడం, మరియు సోషల్ మీడియా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి మరియు నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పొక్సో యాక్ట్ గురించి, డైయల్ 112 , ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# సీతార నుండి కబేళ వరకు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ పై ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలి.

### కబేళా సెంటర్లో సిపిఐ నిరసన ధర్నా






**,విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సితార సెంటర్ వద్ద నుండి కబేళా సెంటర్ వరకు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ అనేకమంది ప్రాణాలను బలి కొందని ,తక్షణం ఈ డ్రైన్ మీద ఐరన్ మెష్ ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ 45వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కబేళ సెంటర్లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ అనేకమంది చిన్నపిల్లలు, వయసులో ఉన్నవారు దురదృష్టవశాత్తు ఈ డ్రైన్ లో పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. సుమారు నలుగురికి పైగా ఈ ట్రైన్ లోను, అలాగే నగరంలో అనేక ప్రాంతాల్లోను, గతంలో గురు నానక్ కాలనీ,ఎన్ ఏ సి కాలని కళ్యాణ మండపం వెనుక భాగంలో ఒక బాలుడు చనిపోవడం, వంటి దురదృష్టకరమైన ఘటనలు జరిగినప్పటికీ నగరంలో బాదురదృష్టకరమైన ఘటనలు జరిగినప్పటికీ నగరంలో అధికారులు స్పందించకపోవడం శోచనీయం, ఇంటి పన్నులు ఆలస్యమైతే వడ్డీలు వేసి వసూలు చేస్తున్న నగరపాలక సంస్థ అధికారులు ఇంతమంది ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ఈ డ్రైన్ మీద మెస్ ఏర్పాటు చేయకపోవడం దారుణమని విమర్శించారు. తక్షణం నగరపాలకు సంస్థ అధికారులు మెష్ లు ఏర్పాటు చేయకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బుద్దె రాజా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం నాటి కార్పొరేటర్ జి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ అవుట్ పాల్ ట్రైన్ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఆనాడే నాటి కమిషనర్ ఈ డ్రైన్ మీద ఐరన్ మెస్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కానీ నేటి వరకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయం పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, డివిజన్ సహాయ కార్యదర్శి అంజూర్ సూరిబాబు, స్థానిక నాయకులు పడాల తౌడమ్మ, ఏ లక్ష్మి, గోమతోటి రాంబాబు,నక్కా నాగేశ్వరావు, నాయుడు బి.శాంతి, ఏ .సామ్రాజ్యం, ఎస్కె మున్నీ, అప్పాయమ్మ, వల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పరామర్శ పేరుతో

# రైతులపై దండయాత్రకు వెళ్ళాడు

● మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ● ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో బుద్దా వెంకన్న మీడియా సమావేశం ● జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం ● సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చేంత సీన్ జగన్ కి లేదు ● చంద్రబాబు కుటుంబం రైతు కుటుంబం ● జగన్ కుటుంబం మైనింగ్ కుటుంబంరైతు కుటుంబం కాదు ● ప్రజల తరుపున పోరాడటమే సీఎం చంద్రబాబు ధ్యేయం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లాలో రైతుల పరామర్శకు అంటూ వెళ్లి పూలవర్షం కురిపించుకున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి... ఎవరైనా చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లినా కూడా ఇలాగే పూలు వేయించుకుంటాడంటూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. రైతులు ఓట్లు వేయలేదన్న అక్కసుతో పరామర్శ పేరుతో జగన్ మోహన్ రెడ్డి రైతులపై కి దండయాత్ర లాగా వెళ్లాడని మండిపడ్డారు. రైతులపై ప్రేమ, సానుభూతి వుంటే కట్టమీద పోలాలు వున్న ప్రాంతంలో జగన్ పర్యటించాలి. కానీ జగన్ ఏ పోలంలోకి దిగి రైతులను పరామర్శించలేదన్నారు.కృష్ణ జిల్లాలో ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రైతుల పరామర్శ పేరుతో చేపట్టిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పై చేసిన విమర్శలను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చేంత సీన్ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి కి లేదన్నారు. వై.ఎస్.జగన్ కుటుంబం మైనింగ్ కుటుంబం..ఫ్యాక్షన్ కుటుంబం, కాబట్టి రైతు సమస్యల గురించి ఏమి తెలియదన్నారు. అందుకే జగన్ తన పాలనలో మూడేళ్ల పాటు ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్మును చెల్లించలేదని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటూ డబ్బులు చెల్లించి 92 శాతం మంది రైతులకు భీమా అందేలా చూడటం జరిగిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించ లేదని మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. అలాగే ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే...15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పటం జగన్ అబద్దాలకు పరాకాష్ట అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతులను పోలాల్లోకి దిగి పరామర్శించారని, వై.ఎస్. జగన్ మాత్రం ప్రధాన మార్గం నుంచి ప్రయాణిస్తూనే రైతులను పరామర్శిస్తాడన్నారు. రైతులను పరామర్శించటానికి వెళ్లిన అంత మందీ మార్భలం ఎందుకు అంటూ ప్రశ్నించారు. రైతుల పరామర్శకు వెళ్లే నాయకులు కార్లు,బైక్ లు, పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీగా చేయటం అవసరమా అంటూ నిలదీశారు. తుఫాన్ కారణంగా పంట నష్టపోయి బాధల్లో వున్న రైతులను అవహేళన చేసేందుకే అన్నట్లు రైతుల పరామర్శ పేరుతో దండయాత్ర కార్యక్రమానికి రూపకల్పన చేశాడన్నారు. తుఫాన్ రావటానికి వారం రోజుల ముందే బెంగుళూరు పారిపోయి, తుఫాన్ తగ్గిన వారం తర్వాత రాష్ట్రానికి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రైతులను పరామర్శించే హక్కు నైతికంగా కోల్పోయారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ తుఫాన్ సమయంలో రాత్రింబవళ్లు ప్రజల కోసం పనిచేశారని తెలిపారు. సీఎంగా వున్న సమయంలో ఒకసారి పొలంలోకి దిగని ఎమ్మెల్యే జగన్ బురద లేని చోట మట్టి అంటకుండా పర్యటన బాగా చేశాడన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబు ను విమర్శించినంత మాత్రాన ఆయన ఛరిష్మాకు ఎలాంటి భంగం వాటిల్లదన్నారు. జగన్ మోహన్ రెడ్డి దండయాత్రలను మానుకొని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ప్రకృతి విపత్తులను ఆపటం ఎవరికీ సాధ్యం కాదని, సీఎం చంద్రబాబు నాయుడు లెటెస్ట్ టెక్నాలజీ సాయంతో ఎక్కువ మోతాదులో నష్టం లేకుండా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలందర్నీ ముందుగానే అప్రమత్తం చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ సమయంలో సమర్ధవంతంగా పనిచేసిందని, ప్రభుత్వం చర్యలను ప్రజలంతా హర్షిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జగన్ కు ఎలాంటి మంచి కనిపించదని, అబద్ధాలు, అసత్యాలు తో మోసాలు చేయడమే జగన్ కు తెలిసిన విద్య అన్నారు. విజయవాడ వరదల సమయంలో ఇస్తానని ప్రకటించిన కోటీ రూపాయాలు ఎవరికి ఇచ్చాడో సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు. దేశంలోనే అత్యధిక సంపన్నుడిగా వై.ఎస్.జగన్ రెడ్డి తన అఫిడవిట్ లో పేర్కొన్న జగన్ రెడ్డి కోటి రూపాయలు ఎందుకు ఇవ్వలేకపోతున్నాడో అర్ధం కావటం లేదన్నారు. ప్రజల సమస్యలపై పోరాడటమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబు ఒక పడి లేచిన కేరటమన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసిన సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా బయటికి వచ్చారని, జగన్ 42 వేల కోట్లు దోచుకోని జైలుకు వెళ్లాడన్నారు. చంద్రబాబు ను జగన్ తండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కూడా ఇబ్బందులు పెట్టాలని ఎంక్వైయిరీలు వేసినా ఉపయోగం లేకుండా పోయాయన్నారు.. సీఎం చంద్రబాబు ఒక ఆకాశం లాంటి వారని, ఆయన పై బురద జల్లాలని చూస్తే ఆ బురద వారి ముఖంపైనే పడుతుందన్నారు. ఎమ్మెల్యే జగన్ ఇలా ఇష్టం వచ్చిన రీతాలో మాట్లాడితే ప్రజలు ఈసారి ఇప్పుడిచ్చిన ఆ 11 సీట్లు లాక్కుంటారని హెచ్చరించారు.

## కార్తీక పౌర్ణమి నేపధ్యంలో దేవాలయాలు మరియు ఘాట్ల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్తీక పౌర్ణమి నేపధ్యంలో అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుండే నదిలో స్నానాలు చేసి పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయాలలో ధర్శనం చేసుకుంటారని ఈ క్రమంలో దేవాలయాలలో మరియు ఘాట్ల వద్ద భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో ప్రణాళికాబద్దంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాట్లు చేశారు.ఈ నేపద్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిదిలోని మంగళవారం అర్ధరాత్రి నుండే అన్నీ పోలీసు స్టేషన్ల ఏరియాలలోని అన్నీ టెంపుల్స్ మరియు ఘాట్స్ వద్ద పోలీసు అధికారులు వారి సిబ్బందితోటి బెల్‌హెల్లర్స్ ద్వారా భక్తులకు సూచనలు అందిస్తూ, రద్దీ ప్రాంతాలను పర్యవేక్షిస్తూ భక్తులు దీపాలు వెలిగిస్తూ, పూజలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించే విధంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్త్ నిర్వహించారు. అవసరమైన ప్రదేశాలలో సి.సి.కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా, డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల రాద్దీని పర్యవేక్షించి అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ భక్తులు శాంతియుత వాతావరణంలో దర్శనాలు పూర్తి చేసుకునేవిధంగా చర్యలు తీసుకొన్నారు. పోలీసుల ముందస్తు జాగ్రత్తల పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సమాజ హితులను సత్కరించిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ




**గుంటూరు టౌన్ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దశాబ్దాల కాలంగా సమాజంలో ఆరోగ్య, ఆర్థిక ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సమాజ హితులను కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఘనంగా సత్కరించింది. ఈనెల 5వ తేదీ గుంటూరు సమీపంలోని వెనిగండ్ల గ్రామం నందు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ప్రాంగణంలో జరిగిన సభకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ ఇ.వి నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గత 20 సంవత్సరాలుగా డాక్టర్ ఇ.వి.నారాయణ నేతృత్వంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 2.50 కోట్ల స్కాలర్ షిప్ లను ప్రతిభ గల పేద విద్యార్థులకు అందించడం హర్షణీయమన్నారు. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన కౌ%శీ%డిన్య ఐఏఎస్ అకాడమీ 7 కోట్లకు పైగా దాతల నుండి విరాళాలను సేకరించి ప్రశాంత వాతావరణం లో నైపుణ్యాలను అభివృద్ధిపరిచి పేద ప్రతిభ గల విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ ఇ.వి. నారాయణ ప్రసంగిస్తూ గత 20 సంవత్సరాలుగా కోట్లాది రూపాయలను విరాళంగా అందించి ప్రతిభ గల పేద విద్యార్థులకు తోడ్పాటును అందిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత రెండు దశాబ్దాలకు పైగా గుంటూరు నగరంలో ఎస్.హెచ్.ఓ ద్వారా ఆరోగ్య సేవలను అందిస్తూ ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు నగర అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ టి. సేవ కుమార్ ను ఇటీవల డి.ఎస్.పి.గా పదోన్నతి పొందిన చిలకా చంద్రమౌళిని, వడ్లమూడి క్వారీ బాల కోటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం చే ఎంపిక చేయబడిన అనంత లక్ష్మీనారాయణ ను, యుక్త వయసులోనే అభయ హస్త ఫైనాన్షియల్ సర్వీసెస్ ను ప్రారంభించి ఆర్థిక సలహాలను అందిస్తున్న సింహాద్రి నాగ వెంకట శివప్రసాద్ లను కౌండిన్య ఐఏఎస్ అకాడమీ సభ్యుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.జె.పి.ఎస్ కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి. సింగారావు, డాక్టర్ పోతురాజు శ్రీనివాసులు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు వాకా రాంగోపాల్ గౌడ్ , వడ్డే కుంట సుబ్బారావు, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, డి సత్యనారాయణ, తాతా సాంబశివరావు, వీరంకి రంగారావు తదితరులు పా ల్గొన్నారు.

## కోటితీర్థం శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు

### *కార్తీక పౌర్ణమి వేళ అధిక సంఖ్యలో భక్తులు తాకిడి భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షించిన.... ఎస్సై తిరుమల రావు*



**చేజర్ల నవంబర్ 05 (వార్తాప్రభ)** కార్తీకమాస కార్తీక పౌర్ణమి శుభ సందర్భంగా చేజర్ల మండలంలోని పుణ్యక్షేత్రమైన కోటితీర్థం శివాలయం ప్రాంగణంలో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో పెన్నానది స్నానానికి వెళ్లే భక్తులకు చేజర్ల మండల ఎస్సై జె.తిరుమల రావు పలు సూచనలు చేశారు.భక్తులు ఎవరూ కూడా పెన్నానదిలో లోతులో దిగకూడదని నీటిపారుదల ఎక్కువగా ఉండటంతో ఈ సూచనలు పాటించాలని వారు తెలిపారు.అలాగే భక్తులందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆ పరమేశ్వరుని పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.వారి వెంట స్థానిక పోలీసు సిబ్బంది ఆలయంలోని భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలవకుండా పర్యవేక్షిస్తూ ఉన్నారు. భక్తులను ప్రతియేటా ఈ కోటితీర్ధ లోని పుణ్యక్షేత్రమైన శివాలయం ప్రతి ఏటా భక్తులు ఎక్కువగా ఆకర్షితులు అవుతుండడం ప్రత్యేక నిదర్శనగా నిలిచింది.

# వైయస్ జగన్ ను విమర్శించే స్థాయి లోకేష్ కు లేదు !

**షేక్ గౌస్ మొహిద్దీన్ మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్**
**వైసిపి సీనియర్ నాయకులు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తుఫాన్ బాధితులను గాలికి వదిలి క్రికెట్ మ్యాచ్ పేరుతో టూర్లు వేసిన లోకేష్, వైయస్ జగన్ ని విమర్శించడం హాస్యాస్పదమని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మన్,వైసిపి సీనియర్ నాయకులు షేక్ గౌస్ మొహిద్దీన్ విమర్శించారు.నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ,ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తున్న వైయస్ జగన్ గారిని,ప్రజా సమస్యలను గాలికి వదిలి,ముంబై షికార్లు చేసిన లోకేష్ విమర్శించడం ఆకాశం మీద అమ్మేసిన చందంగా ఉందని గౌస్ మొహిద్దీన్ అన్నారు.ఒక పక్క తుఫాను బాధితులను,మరో పక్క కాశిబుగ్గ తొక్కిసలాట బాధితులను గాలికి వదిలి సీఎం చంద్రబాబు విదేశీ టూర్లు చేస్తుంటే,చిన్నబాబు లోకేష్ క్రికెట్ మ్యాచ్అంటూ ముంబై చెక్కేసారని మీరా వైయస్ జగన్ ని ను విమర్శించేదని గౌస్ మొహిద్దీన్ ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి ,మంత్రులుగా రాష్ట్రాన్ని కనిపెట్టుకుని,తమకు ఆపద వస్తే ఆదుకుంటారని అధికారమిస్తే తుఫానులు వచ్చి పెద్ద ఎత్తున జనం నష్టపోతే,తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో జనం చనిపోతే కనీసం పరామర్శించని లోకేష్,ఫ్యామిలీతో ఫారిన్ టూర్ ఎంజాయ్ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,సినిమా షూటింగులతో బిజీగా గడిపే గెస్ట్ ఆర్టిస్టు పవన్ కళ్యాణ్ లు,ప్రతిపక్ష నాయకుడు వైయస్ జగన్మోహనరెడ్డి ని విమర్శించడం విడ్డూరంగా ఉందని గౌస్ మొహిద్దీన్ విమర్శించారు.ఇప్పటికే మీకు అధికారమిచ్చినందుకు ప్రజలు నెత్తి,నోరు బాదుకుంటున్నారని ముందు ఆవిషయం గ్రహించాలని గౌస్ మొహిద్దీన్ అన్నారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా,తుఫాను బాధితులకు బాసటగా,కాశిబుగ్గ తొక్కిసలాట బాధిత కుటుంబాలకు అండగా వైయస్ జగన్ ప్రజల మధ్యనే ఉన్నారని,పోరాటాలనుండి పుట్టిన ఉద్యమ పార్టీ వైయస్ఆర్ సీపీ అధినేతగా ప్రజా సమస్యలపై వైయస్ జగన్మోహనరెడ్డి ది రాజీ లేని పోరాట,మని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ లోకేష్ కు స్పష్టంచేశారు.ఇకనైనా గెస్ట్ ఆర్టిస్టుల పాత్రల నుండి బయటకు వచ్చినిజాయితీగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పాలన చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ హితవు పలికారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘాట్ల వద్ద వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగరాదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘాట్ల వద్ద వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, డ్రోన్ సర్వేలెన్సు ద్వారా ఎంత మంది భక్తులు వచ్చారు, అక్కడ పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంది వంటి అంశాలపై ఎప్పటికప్పుడు తమకు నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మరో వైపు అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చలమలశెట్టి సురేంద్ర అంత్యక్రియలు.

**నివాళులర్పించిన ప్రముఖులు.**



**మచిలీపట్నం నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంకు చెందిన డాక్టర్ చలమల శెట్టి సురేంద్ర హైదరాబాదులోని స్వగృహంలో మంగళవారం రాత్రి అస్వస్థత తో స్వర్గస్తులయ్యారు. ఆయన పార్థివ దేహాన్ని బుధవారం స్వగ్రామమైన మచిలీపట్నం తీసుకువచ్చారు. ఈయన పలు కార్పొరేట్ సంస్థలకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఈయనకి ముగ్గురు కుమారులు దివంగత సురేంద్ర భార్య చలమలశెట్టి వెంకటలక్ష్మి గతంలో మచిలీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ గా పనిచేశారు. సురేంద్ర స్వర్గస్తులైన వార్త తెలియడంతో మంత్రి కొల్లు రవీంద్ర ఎంపీ బాలశౌరి కొనకళ్ళ నారాయణరావు, గంటా శ్రీనివాస్, సీఎం రమేష్, సామినేని ఉదయభాను, పంచకర్ల రమేష్, జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ, గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమల శెట్టి నరసింహారావు , కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) ,మాజీ మంత్రి పేర్ని నాని వీరితోపాటు అనేక మంది ప్రముఖులు సురేంద్ర పార్తివదేహాన్ని శ్రద్ధాంజలి ఘటించారు. కాగా గ్రీన్ కో అధినేత డాక్టర్ సురేంద్ర తోపాటు ఆయన కుమారులు చలమ శెట్టి అనిల్ , చలమలశెట్టి సునీల్ , చలమలశెట్టి వెంకటేష్ వీరందరూ గ్రీన్ కో కంపెనీ ను భారతదేశంలోనే పలు దిగ్గజ కంపెనీలతో ఒకటిగా పేరుగాంచింది. గ్రీన్ కో అధినేత సురేంద్ర అంత్యక్రియలకు భారీ ఎత్తున అభిమానులు బంధువులు రాజకీయ పార్టీకి చెందిన అందరూ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

● బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.......● పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయి.....రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ నందు రాష్ట్ర డైరెక్టర్ గా పి. వి. ఫణి కుమారు నునియమించిన ఉత్తర్వుల ను బుధవారం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి కొల్లు రవీంద్ర పి. వి ఫణి కుమార్ కు అందజేయగా, మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) లను పి. వి. ఫణి కుమార్ తో పాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని, మాజీ మున్సిపల్ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, జనసేన నాయకుడు, గడ్డం రాజు, బ్రాహ్మణ సంఘం నాయకులు, డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసూన, న్యాయవాది, సర్వా లలిత కుమారి, వేమూరి పవన్ కుమార్ శర్మ, లొల్ల కుటుంబ శాస్త్రి, తంగిరాల మిధున వ్యాస్, భవిష్య, కాళీపట్న పు రఘు, నిమ్మ గడ్డ శ్రీధర్ తదితరులు గజమాలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదమంత్రాలతో మంత్రి కొల్లు రవీంద్రను, టిడిపి రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) లను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బ్రాహ్మణులకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు. లోక సమస్త సుఖినోభవంతు అంటూ దీవించే బ్రాహ్మణుల లో చాలామంది ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి నిరుపేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తాము అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం దేవాలయాలలో అర్చకుల జీతాలు పెంచి, ప్రతి దేవాలయంలోనూ అర్చకుడితోపాటు ఒక బ్రాహ్మణుడిని కమిటీలోకి తీసుకోవడం జరిగింది అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు రాష్ట్ర డైరెక్టర్ గా నియమింపబడిన పి. వి. ఫణి కుమార్ రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలు తెలుసుకుని తమ దృష్టికి ఆ సమస్యలను తీసుకువస్తే వెంటనే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర బ్రాహ్మణ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం కాబడిన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు పూర్వవైభవం తీసుకువచ్చి నిరుపేద బ్రాహ్మణులను ఆదుకుంటాము అన్నారు.బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్ తో పర్యటించి, రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము అన్నారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా గ్రూపు లోన్లు ఇవ్వడం జరుగు తోందని ఈ అవకాశాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి ఆ పథకాలు అమలు చేసేలా చేయాలని కోరతాము అన్నారు. తనకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి,ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రె పాటి గోపీచంద్, కృష్ణా జిల్లాలోని శాసనసభ్యులకు, మచిలీపట్నం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి, బండి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, సోడిశెట్టి బాలాజీ రావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులను నేరుగా సంస్థలో విలీనం చేయాలి

**మంత్రి నారా లోకేష్ కు తెలుగు నాడు కాంట్రాక్ట్ సంఘం వినతి పత్రం**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా సంస్థలు విలీనం చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం లో ప్రజా దర్బార్ కార్యక్రమంలో విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం (క్రె – 215) సభ్యులు కలిసి వినతి పత్ర సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాంతీయ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ షరీఫ్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని, అరియర్స్ పేమెంట్ ను 12 వాయిదాలలో కాకుండా ఒకేసారి చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద పది లక్షల రూపాయలు ఇప్పించాలని తమ సమస్యలను లోకేష్ కు వివరించారు. సానుకూలంగా స్పందించడం లోకేష్ త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని, తప్పకుండా కాంట్రాక్ట్ కార్మికులు అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చారు. దీర్ఘకాల సమస్య అరియర్ పేమెంట్ ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, దానిని తిరిగి పునరుద్ధరించినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో ఎల్ ఓ సి అందజేత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారం తో మంజూరైన( లెటర్ అఫ్ క్రెడిట్) ఎల్ ఓసీ ను టీడీపీ సీనియర్ నేత గరిమెళ్ళ నానయ్య చౌదరి ( నాని) కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. 35 వ డివిజన్ , పీటర్ వీధి కి చెందిన వీ మాణిక్యం ( 63) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 4 లక్షల 98 వేల ఎల్ ఓసీ ను టిడిపి నేత గరిమెళ్ళ నానయ్య చౌదరి (నాని), కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు త్వరితగతిన ఎల్ ఓసీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సుజనా మిత్రా కోఆర్డినేటర్లు తిరుపతి రెడ్డి, యలమంచిలి ఫణీంద్ర పాల్గొన్నారు..

## మెరుగైన సమాజ స్థాపనలో సహకార బ్యాంకుల పాత్ర ఎనలేనిది

**విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ అంజయ్య**





**విజయవాడ పశ్చిమ, నవంబర్ 5: (వార్తా ప్రభ ప్రతినిధి)** మెరుగైన సమాజం రూపకల్పనలో సహకార బ్యాంకుల పాత్ర ఎనలేనిదని విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్. అంజయ్య అన్నారు. బుధవారం సాయంత్రం విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ విజయవాడ వన్ టౌన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కోరగంజి ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సహకార సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్యాంకు డైరెక్టర్ అంజయ్య మాట్లాడుతూ సహకార బ్యాంకులు కేవలం ఆర్థిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా సభ్యులు, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తాయని చెప్పారు. సమాజాభివృద్ధిలో సహకార బ్యాంకులు కీలక పాత్ర వహిస్తున్నాయని ఆయన చెప్పారు. 1916 జనవరి 11వ తేదీన సహకార సంఘం గా రిజిస్టర్ అయిన విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ 2025 నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 57 బ్రాంచీలతో 1,15,378 మంది సభ్యులతో సేవలందిస్తోందని చెప్పారు. సహకార రంగం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా 30 లక్షల సహకార సంఘాలు ఉన్నాయని, వీటిలో సుమారు 100 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారని చెప్పారు. అలాగే భారత దేశంలో 8 లక్షల సహకార సంఘాలు ఉన్నాయని వీటిలో సుమారు 29 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారని ఆయన వివరించారు. ఇవి అనేక రంగాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. విశాఖ పట్నం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు సమిష్టిగా అందరి బాగోగుల కోసం పనిచేయడమే సహకార రంగం గొప్పతనం అని వివరించారు. సహకార బ్యాంకుల్లో షేర్లు ఉన్న ప్రతి సభ్యుడు బ్యాంకులో భాగస్వామి అని ఆయన వివరించారు. విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంకు సమాజ శ్రేయస్సు కోసం, సభ్యులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన వివరించారు. బ్యాంకు సభ్యుల ఆరోగ్య పరిరక్షణ, సభ్యులు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత, ఉచిత ప్రమాద భీమా, సభ్యుల పిల్లలకు విద్యా ప్రతిభా పురస్కారాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను సైతం తమ బ్యాంకు నిర్వహిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జోనల్ మేనేజర్, విజయవాడ వన్ టౌన్ బ్రాంచ్ మేనేజర్, పలువురు బ్యాంకు ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు





**ఇబ్రహీంపట్నం, నవంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు ఏకకాలంలో మెరుపు దాడులు చేశారు. కార్యాలయంలోకి ఎవరినీ లోపలికి రానివ్వకుండా, లోపల ఉన్న వారు బయటకు రాకుండా గేట్లు మూసివేశారు. రిజిస్ట్రేషన్ కు వచ్చిన వారిని విచారించారు. రికార్డులు తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సోదాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏకకాలంలో తనిఖీలు చేస్తున్నామని ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో రికార్డులు కూలంకుషంగా పరిశీలిస్తున్నామన్నారు. ఇంకా ఒక కొలిక్కి రాలేదన్నారు. తనిఖీలు పూర్తవకపోతే మరుసటి రోజు కొనసాగిస్తామన్నారు. ఈ తనిఖీల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్లు కోసం వచ్చే ప్రజలు లంచం ఇవ్వకుండా పని చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా లంచం అడిగితే ఏసీబీకి సమాచారం అందించాలని కోరారు. బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. తనిఖీల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు సిబ్బంది ఉన్నారు.

## కాలుష్యాన్ని నియంత్రించండి

**ఏపీ జెన్ కో ఎండి కు అక్కల గాంధీ వినతి పత్రం**
**ఎండి ను కలిసేందుకు మూడు గంటలు నిరీక్షించిన అక్కల గాంధీ**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద కాలుష్యంతో స్థానిక గ్రామాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీలైనంత త్వరగా కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ జెన్ కో ఎండి నాగలక్ష్మి కు వినతిపత్రం సమర్పించారు జనసేన మైలవరం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ). డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ సందర్శనకు బుధవారం నాడు ఏపీ జెన్కో ఎండీ నాగలక్ష్మి వచ్చారు. విషయం తెలుసుకున్న అక్కల గాంధీ మరియు జనసేన నాయకులు ఆమెను కలిసి స్థానిక గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలను వివరించారు. ముఖ్యంగా తాగే నీరులో బూడిద కలవటం, స్థానిక లారీ ఓనర్స్, డ్రైవర్స్ ఫ్రీ లోడింగ్, కాలుష్య బాధిత గ్రామాలకు రావాల్సిన సిఎస్ఆర్ నిధులు పలు అంశాలపై ఆమెకు వివరించారు. సమస్యల పరిష్కారానికి నిధుల విడుదలకు తన వంతు కృషి చేస్తానని ఎండి అక్కల గాంధీకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్, కార్యదర్శి చింత లక్ష్మి ,సెంట్రల్ ఆంధ్ర కమిటీ మెంబర్ యర్రంశెట్టి నాని, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **మూడు గంటల నిరీక్షించిన అక్కల గాంధీ** ఎండి వస్తున్నారు అని ముందుగానే సమాచారం తెలుసుకొని ఆమెను కలిసేందుకు అనుమతి తీసుకున్న,సుమారు మూడు గంటల పాటు గేటు బయటే నిలబెట్టారు ఎన్టిటిపిఎస్ సెక్యూరిటీ సిబ్బంది. దీంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు గాంధీ.

## పాత శివాలయంలో భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించిన పశ్చిమ తహసీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా



**విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం విజయ వాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శివాలయం వీధిలో ని శివాలయంలో భక్తులు పోటెత్తారు. భక్తుల తాకిడికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, తోపులాట జరక్కుండా చేసిన ఏర్పాట్లు ని పశ్చిమ తహసీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా స్వయంగా పర్యవేక్షించారు. బుధవారం సాయంకాలం బక్తుల రద్దీ యెక్కువ వుంటుంది. జ్వాలా తోరణం వెలిగించేటప్పుడు నీళ్ళు అందుబాటులో వుంచుకోవాలని పూజారులకు తహసీల్దార్ సూచించారు కార్తీక పౌర్ణమి సందర్భముగా తహసీల్దార్ ఇంతియాజ్ పాషా శివుడ్ని దర్శించుకున్నారు.ఈ కరిక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ తో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థులకు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్

**- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- ఎన్టీఆర్ జిల్లా డీసీవో ఎ.మురళీకృష్ణ**

**విజయవాడ, నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ ఎస్డబ్ల్యూఆర్, ఏపీ టీడబ్ల్యూఆర్, ఎస్డబ్ల్యూ, టీబ్ల్యూ గురుకులాలు, వసతిగృహాల్లో ఇంటర్మీడియెట్ చదివి, నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డీసీవో ఎ.మురళీకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయని.. సబ్జెక్టు నిపుణులతో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శిక్షణ కావాలనుకునే విద్యార్థులు ఆయా గురుకులాల ప్రిన్సిపాళ్లు, జిల్లా డీసీవోలు, విజయవాడలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ (75692 26400)లో లేదా ఎన్టీఆర్ జిల్లా డీసీవో (89782 22576)ను సంప్రదించవచ్చని డీసీవో మురళీకృష్ణ సూచించారు.

# వైభవంగా వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వార్షిక పవిత్రోత్సవ మహోత్సవములు..





**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద -జగన్నాథ పురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక పవిత్రోత్సవ మహోత్సవములలో భాగంగా రెండో రోజు ఉదయం నుండి వేద విన్నపము, చిత్తుస్థానార్చన, యాగశాలలో పవిత్రరోపణ, మూర్తి మంత్ర హోమములు పూర్ణాహుతి తదుపరి శ్రీ స్వామి అమ్మవార్లకు మరియు ఉత్సవ మూర్తులకు, దేవస్థానం గోపురాములకు పవిత్ర మాలలతో అలంకరణ గావించ బడినదని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. రేపు అనగా పౌర్ణమి బుధ వారము 108 కలశములతో శ్రీ స్వామి అమ్మ వార్లకు పంచామృతా అభిషేక కార్యక్రమం ఆండాళ్ గోష్టి సభ్యుల సహాయ సహకారములతో అత్యంత వైభవముగా నిర్వహించనున్నామనీ సదరు కార్యక్రమమునకు గుడివాడ పట్టణ ప్రజలు విచ్చేసి శ్రీ స్వామివారిని కనులారా తిలకించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివప్రసాద్ (చిట్టిబాబు), ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు నిమ్మగడ్డ కృష్ణారావు, చందు శ్రీనివాస రావు, పి. రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు, ఆండాల్ గోష్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు..** కార్తిక పౌర్ణమి సందర్భంగా పట్టణంలో శివనామస్మరణతో ఆలయాలు మారుమోగు తున్నాయి. తెల్లవారుజామునుంచే శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం, ఇతర శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. పలువురు మచిలీపట్నం రోడ్డులోని పెద్దకాలువ వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# డిసెంబర్ 16,17,18 తేదీల్లో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు

● వేడుకల్లో అతిధులుగా హాజరుకానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రి లోకేష్, ఈనాడు కిరణ్, అక్కినేని నాగార్జున తదితర ప్రముఖులు..




**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** డిసెంబర్ 16,17,18 తేదీల్లో గుడివాడ పట్టణంలోని ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కమిటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేవీఎస్ అప్పారావు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ అప్పారావు, డైమండ్ జూబ్లీ వేడుకల కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ సూరపనేని శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ాజీా కుమార్ లు మీడియాతో మాట్లాడారు. 1950లో ఆవిర్భవించిన ఏఎన్ఆర్ కళాశాల ఎన్నో సవాళ్లను ఎదుర్కొని.. అనేక మేలు రాళ్లను దాటి, లక్షలాదిమంది విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తూ 75 సంవత్సరాలను దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం సంతోషకరమనీ హర్షం వ్యక్తం చేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు ఎన్నో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని, దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్రాల మంత్రులుగా, అనేక రాజ్యాంగ పదవుల్లో, ఉన్నత స్థితిలో కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. దేశ, విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకొని వేడుకలు నిర్వహిస్తామన్నారు. గుడివాడ పిల్లలు చదవడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడానికి గుర్తించిన నాటి రైతులు కొందరి ఆలోచన నుండి కళాశాల ఆవిర్భవించింది అన్నారు. అప్పటి రైతులు పెద్ద మనసుతో 15 ఎకరాలు ఇవ్వడంతో, లక్ష రూపాయల నగదుతో కళాశాల ఏర్పాటు అయిందన్నారు. అక్కినేని మరో లక్ష రూపాయలు ఇవ్వడంతో అదనంగా 10 ఎకరాలు కొన్ని అదనపు భవనాలు కట్టినట్లు చెప్పారు. వజ్రోత్సవ వేడుకల్లో రైతులను గౌరవించుకునేలా వేడుకల మొదటి రోజు 16వ తేదీ రోజంతా రైతు సదస్సు నిర్వహిస్తామని, సదస్సులో ఆచార్య రంగా యూనివర్సిటీ నిపుణులు, అనేక రైతు అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొని నూతన విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. 17వ తేదీ రెండో రోజు పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి.. ఉన్నత శిఖరాలకు చేరిన కళాశాల పూర్వ విద్యార్థులను సత్కరిస్తామన్నారు. 18వ తేదీన నిర్వహించే వజ్రోత్సవ ప్రధాన వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, మంత్రి నారా లోకేష్, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి కిరణ్, సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ kv చౌదరి అక్కినేని కుటుంబ సభ్యులు సినీ హీరో నాగార్జున ఇతర కుటుంబ సభ్యులు పాల్గొంటారని కమిటీ పెద్దలు చెప్పారు. మీడియా సమావేశంలో కళాశాల కమిటీ పెద్దలు, వజ్రోత్సవ వేడుకల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ సేవా యజ్ఞంలో భాగంగా గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** జిల్లా గవర్నర్ ఆదేశాల మేరకు సేవా యజ్ఞంలో భాగంగా బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో ఐదు సేవా కార్యక్రమం చేయడం జరిగినది. ఇందులో మొదటిది చిన్నఎరుకపాడు గ్రామంలో రైతులు కొరకు పాడి పరిశ్రమ అభివృద్ధి కొరకు వెటర్నరీ క్యాంపు.. రెండవది పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం.. మూడవది ప్రగతి కుటుంబంలోకి కొత్త సభ్యులను జాయిన్ చేయడం.. నాలుగోది డయాబెటిక్ క్యాంపు నిర్వహణ..ఐదవది నిరుపేద కుటుంబాల విద్యార్థుల కొరకు రెండు సైకిళ్ళు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ vvps ఆంజనేయులు ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ nvvsv ప్రసాద్ రావు గారు సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ ch శ్రీనివాస్ రెడ్డి Lcif డిస్టిక్ కోఆర్డినేటర్ పాల్ సుధీర్ రెడ్డి, RDC చైర్పర్సన్ యర్రం శెట్టి శ్రీనివాసరావు RC విస్సంశెట్టి కృష్ణ కిషోర్గ్ జ ఉప్పలపాటి సతీష్ ప్రగతి అధ్యక్షులు మాదల సురేష్ గారు, u రాంబాబు గారు, రామదేని వేణుబాబు, సనక సుబ్బారావు, కెవి రమణ, మహంకాళి వీర శేఖర్, వాసే మురళి, మల్లంపల్లి వెంకట్రావు, ఉరిటి రామారావు, మనోజ్ జైన్,కట్టా రవీంద్ర, y విజయ భాస్కర్ రావు, రావి నవీన్, దివ్యచరిత్ర DV సత్యనారాయణ, చిన్నారాయణ రెడ్డి, పోలవరపు శ్రీనివాసరావు, అట్లూరి రాజా, ప్రగతి నూతన సభ్యులు కొండపల్లి హర్షవర్ధన్ రెడ్డి, కొత్త సుబ్బారావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. చివరగా పాడి రైతులు వారికి ఉచితంగా మిన్నర్ మిక్చర్ ప్యాకెట్లు గర్భగోష వ్యాధులు పరిశీలించి వాటికి ఉచితంగా మందులు అందజేయడం, ఈ కార్యక్రమంలో పశు వైద్య నిపుణులు AD లక్ష్మీనారాయణ, మండల్ dr హనుమంతరావు గారు మరియు వెటర్నరీ సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

# గ్రామీణ వైద్యులచే డా॥ గోర్జి జన్మదిన వేడుకలు



**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** స్థానిక గోర్జి సత్యనారాయణ స్వగృహంలో ఆయన సతీమణి డాక్టర్ గోర్జి స్వర్ణ కుమారి సమక్షంలో జన్మదిన వేడుకలను గ్రామీణ వైద్య సంఘ నాయకులు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో వైద్యం అందించే డాక్టర్ గోర్జి అభినందనీయుడని అన్నారు. ఆయన తండ్రి గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ కీర్తి శేషులు డాక్టర్ గోర్జి సింహాచలం తమ నాయకుడిగా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నందూరి ఉమాశంకర్, సాగిరాజు ఉదయభాస్కరరాజు, పోలా సింహాచలం, గుదే నాగ చంద్రశేఖర్ (నాని) పంగా ఎర్రన్నాయుడు, చీకుర్తి ప్రదీప్ కుమార్, పోలన సురేష్ బాబు, యర్రపోతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన జనార్ధనరావుకు సత్కారం

**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందిన జనార్ధనరావు సేవలు చాలా ఉపయోగపడ్డాయని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మోటూరు కార్యదర్శిగా పనిచేసిన జనార్ధనరావు పదోన్నతిపై పామర్రు డిప్యూటీ ఎంపీడీవోగా జాయిన్ అయ్యారు. అందుకు గానూ మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరితో మంచిగా ఉండి పార్టీలకతీతంగా బిళ్లపాడు, మోటూరు తదితర గ్రామాల్లో చక్కటి సేవలందించారని కొనియాడారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ప్రజలతో మమేకమై తన పరిపాలన సాగించినట్లు తెలపారు. అధికారులతో ప్రజల సమస్యలను చెప్పి పరిష్కారమవ్వటానికి కృషి చేశారన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జి. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యర్రపోతు విజయ్ కృష్ణ (పెదబాబు) పుట్టినరోజు సందర్భంగా గుడివాడలోని మమత వృద్ధుల ఆశ్రమము నందు ఆశ్రయం పొందుతున్న పెద్దలకు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్, బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ యర్రపోతు అర్జున్ మరియు పెదబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో డా॥కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** నవంబర్ 2వ తేదీన గుంటుపల్లి రైల్వే స్టేడియం (విజయవాడ) నందు జె.కె. గోజూరియో కరాటే అకాడమి వారు నిర్వహించిన 24వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలలో గుడివాడకు చెందిన డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సంవత్సరముల లోపు బాలుర వ్యక్తిగత కుమితె విభాగములో 8వ తరగతి విద్యార్థి ఎ.ప్రవీణ్, ద్వితీయ స్థానం, మరియు 8వ తరగతి విద్యార్థి ఎ. ప్రవీణ్, ద్వితీయ స్థానం, మరియు 8వ తరగతి విద్యార్థులు కె. జివితేష్, డి.అభిరామ్, వై.గిరిష్ లు తృతీయ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను మరియు కోచ్ ఎన్.వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# పెడన డ్రైనేజీ సమస్యకు త్వరలోనే పరిష్కారం



**పెడన,నవంబర్ 5 (వార్తాప్రభ) :** డ్రైనేజ్ సమస్యకు (సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)ల ద్వారా త్వరలోనే పరిష్కారం లభించునుంది. పెడన పట్టణంలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు డ్రైనేజ్ సమస్య పరిష్కారం కొరకు అవసరమైన నిధులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ఫండ్స్ ద్వారా సేకరించుటకు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ప్రతిపాదనలను అందజేయుట జరిగింది .ఈ సందర్భంగా గౌరవ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన పట్టణం విచ్చేసి ప్రజాప్రతినిధులు అధికారులతో 3 ప్రాంతాలలో సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు నిమిత్తం ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేసివున్నారు. ఈ నేపథ్యంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఈ రోజున పెడన పట్టణంలో పర్యటించి డ్రైనేజ్ సమస్య పరిష్కారం కొరకు అవసరమైన సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను అక్కడ ఉన్న డ్రైనేజ్ పరిస్థితులను పరిశీలించారు. త్వరలోనే సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు కు అవసరమైన నిధులు CSR ఫండ్స్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వారి ద్వారా విడుదలకు అవకాశం ఉందని బొడ్డు వేణుగోపాలరావు తెలిపారు

# ఘనంగా కార్తీక పౌర్ణమి దీపారాధన







**విస్సన్నపేట,నవంబర్ 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో అత్యంత మహిమాన్వితమైన పౌర్ణమి పర్వదినాన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్దనరావు మీడియా సమావేశం తెలిపారు. ఉదయం 5 గంటలకు రుద్రాభిషేకం ఆరు గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని ఉదయం సమయంలో నెక్కలపు గోపాలరావు రాధా రాణి దంపతులు చక్ర పొంగలి ప్రసాదం అందించారని సాయంత్రం కాజా శ్రీనివాస్ వసుధ దంపతులు పులిహోర ప్రసాదంను పలు మండలాల నుంచి వచ్చే భక్తులకు అందించడం జరిగింది అన్నారు. 6.15 నిమిషాలకు ఉత్సవమూర్తులచే జ్వాలా తోరణం కార్యక్రమం ఆరు ముప్పై నిమిషాలకు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. శాస్త్రాలలో చెప్పిన ప్రకారం పౌర్ణమి రోజున శివ భగవాన్ కి రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు దరి చేరతాయని మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఏకాదశి రుద్రాభిషేకాలు చేయించినట్లయితే కోటి జన్మల పుణ్య ఫల%శీ% ప్రాప్తిస్తాయని ప్రజల విశ్వాసమని అంతేకాకుండా పౌర్ణమి రోజున కేదారేశ్వర వ్రతం చేసినట్లయితే శుభం చేపడుతుందని ఈ శుభ దినములో సన్నిహితులకు కార్తీక పురాణ పుస్తకాలను శుభాకాంక్షలు తెలుపుతూ అందజేయటం వలన పుణ్యం లభిస్తుందని మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు కుంకుమ పుష్పము తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలు దానం చేయడం చాలా మంచిదని ఇంకా దేవాలయాలలో సహస్ర లింగార్చన మహాలింగార్చనలు చేసిన వారికి ప్రాప్తిస్తాయని పురాణ వచనం ద్వారా తెలుస్తోంది. దగ్గర్లో ఉండే ఆ నదిలో ప్రాతః కాలమున స్నానము చేయవలెనని నదులు పౌర్ణమి శుభదినమున శివాలయాలలో వైష్ణవ ఆలయాలలో కూడా దీపాలు వెలిగించడం జరుగుతుంది అని విష్ణు దేవాలయాలలో గోపురం మీద ధ్వజస్తం ఎదుట తులసి కోట దగ్గర దేవుని సన్నిధిలోను ప్రమిదలలో ఉసిరికాయల మీద బియ్యం పిండితో చేసిన ప్రమిదలలో దీపాలు వెలిగించాలని దీపాలను చక్కగా కుంకుమ పూలతో అలంకరించుకొని పూజించాలి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు, టిడిపి యువ నాయకులు వేమన వెల్లంకి కృష్ణ తదితరులు ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ వెంబడి శ్రీకృష్ణ జనార్ధన రావు ఆధ్వర్యంలో జరిగిన జోహార్ రావు ఆధ్వర్యంలో జరిగిన జ్వాలా తోరణం కార్యక్రమంలో భక్తులు వేలాదిమంది పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ డాబా శ్రీను, తెలుగు యువత యువ నాయకులు వేమన, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు తదితరులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# పన్ను బకాయిలపై అవగాహన అవసరం



**గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) :** గ్రామాల్లోని పంచాయితీలు ట్యాక్స్, నాన్ ట్యాక్సబుల్ బకాయిల వివరాలు కార్యదర్శులు తెలుసుకోవాలని ఎంపీడీవో విష్ణుప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆఫీసు నందు స్వర్ణ పంచాయతీ వెబ్సైట్ క్యూఆర్ కోడ్ సిస్టమ్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాక్సులు ఏ విధంగా వేస్తారో వివరంగా తెలియజేయాలన్నారు. గ్రామంలో క్యూఆర్ కోడ్ వివరాలను అందరికీ అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. పంచాయతీ ఆదాయ వనరులు, ఖర్చులు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసర్, పలు పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ తో పాటు దేశానికి సేవ అవసరం : లయన్ చక్రవర్తి పంచకర్ల



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షుడు లయన్స్ పంచకర్ల రమేష్ చక్రవర్తి పి ఎం జె ఎఫ్ , సెక్రెటరీ మాకినేని శ్రీనివాసరావు, ట్రజరర్ అక్కినేని రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో పొనుకుమాడు గ్రామంలోని పాఠశాల సంక్షేమానికి ఫాస్ట్ గవర్నర్ వీరమాచినేని రామబ్రహ్మం ఎం జె ఎఫ్ 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. లయన్ వీరమాచినేని రామబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులకు సహాయం చేయడానికి మరియు క్రమశిక్షణతో బాగా ఎదగడానికి కొన్ని మార్గదర్శకాలను వివరించారు. అధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులను సింహాలలాగా ఉండి, దేశానికి సేవ చేయడానికి ముందుండాలని అన్నారు.

# ఎంబిఎం జడ్పీ హైస్కూల్ కు బీరువా బహుకరణ



**మైలవరంనవంబర్ 5 (వార్తాప్రభ) :** స్థానిక మాదల బుల్లియ మెమోరియల్ జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్లస్ కు దాతలు బుధవారం బీరువా బహుకరించారు. పాఠశాలకు అవసరం ఉందని పాఠశాల హెచ్ఎం వై.రాజశేఖర్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మైక్ బాబురావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆయన దాతల సహకారం అర్థించారు. దీంతో మైలవరం గ్రామానికి చెందిన జి.ఎస్.ఆర్ వెంచర్స్ ప్రతినిధులు రేపాక శ్రీనివాసరావు (వాసు), అలుగోలు గణేష్ (గని), ఆలమూరి చంద్రశేఖర్ (చంద్రం), సామినేని నాగరాజు పాఠశాలకు అవసరమైన బీరువాను హెచ్ఎం రాజశేఖర్, విద్యా కమిటీ చైర్మన్ బాబురావు పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో బుధవారం అందించారు. దీంతో విద్యా కమిటీ చైర్మన్ తో పాటు హెచ్ఎం, సిబ్బంది దాతలకు ధన్యవాదా లు తెలియజేశారు.అనంతరం వీరు దాతలను శాలువాతో ఘనంగా సత్కరించారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని దాతలు హామీ ఇచ్చారు.

# మారుతి విక్టర్స్ కార్ ను ఆవిష్కరించిన పుట్టగుంట సతీష్ కుమార్




**హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ విజయవాడ లోని సంతోష్ మారుతి షోరూమ్ లో బుదవారం సాయంత్రం విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అధునాతన టెక్నాలజీ తో రూపొందించిన విక్టర్స్ కార్ ను ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మారుతి షోరూమ్ నిర్వాహకులు పుట్టగుంట సతీష్ కుమార్ ను నూతన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం డి. రాజ,ఎస్ ఆర్ఎం జాలిపర్తి నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

